సెప్టెంబర్ - 2017

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక మాస పత్రిక

**ప్రధాన సంపాదకులు :**

**రెవ.డా॥ కె. జోసఫ్**

**సర్క్యులేషన్ :**

**సామ్రాట్ కొడవటికంటి**

**చందా వివరాలు :**

సంవత్సర చందా రూ. 200/-

పోషక చందా రూ. 1500/-

జీవితచందా రూ. 5000/-

**చిరునామా :**

ఎడిటర్, పరిశుద్ధత

పోస్ట్‌బాక్స్ నెం. 28, క్లోపేట, 6వలైను

ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా

ఫోన్: 08592-231281

సెల్ : 9704255416

**బ్యాంక్ అకౌంట్ వివరాలు :**

A/c Name: **K. Joseph**

A/c No.: **10957380353**

Bank: SBI Main Branch, Ongole

IFSC Code : SBIN0000890

## విషయసూచిక

| | | |
|---|---|---|
| సంపాదకీయం | ఎడిటర్ | 02 |
| బర్నబా | కొడవటికంటి | 03 |
| నేను నీతో చెప్పలేదా? | | 05 |
| | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | |
| క్రైస్తవులు భయపడతగునా | | 06 |
| | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | |
| మార్త | శ్రీమతి రేచల్ జోసఫ్ | 09 |
| ఏడు సంఘాలు | | 11 |
| | బ్రదర్ కె. సామ్రాట్ | |
| దేవుడు - సిరి | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 13 |
| యోసేపు | మామయ్య కథలు | 14 |
| | రెవ.డా॥కె.జోసఫ్‌గారు | |
| నిజమైన సాక్ష్యము ఆత్మలను... | | |
| | సాక్ష్యము | |
| ధన్యురాలు | సాక్ష్యము | 18 |
| లోకంతీరు | ఇమ్మానియేల్ రాజేంద్ర | 20 |
| అక్షరయజ్ఞం - బైబిల్ క్విజ్ | | 23 |
| | శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు | |

**INDIA EVANGELISTIC & RELIEF FELLOWSHIP**

**EVANGELISM**
- Church Planting
- Evangelistic Crusades
- Pastor's Seminars
- Youth Ministry
- T.V.Ministry
- Magazine Ministry
- Audio Ministry
- Jail & Prison Ministry
- IERF International Ministry
- Hanna Women Ministries

**RELIEF**
- Orphanage
- Child Development Centers
- Education (U.C.L.I. Schools)
- Widows & Lepers Care
- Medical Assistance
- Help in Natural Calamity
- Flood Relief
- Mobile Medical Ministry
- Children Care Ministry

# సంపాదకీయం.....



ప్రియ పరిశుద్ధత పాఠకులకు ప్రభువు నామమున శుభాభివందనములు.

పత్రికను ఆదరిస్తున్నందుకు మీకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. రోజులు చాలా త్వరగా గడచి పోతున్నాయి. దేవుని రాకడ సమీపమవుతుంది. మనుష్యులంతా ధన సంపాదనలో చాలా బిజీగా ఉన్నారు. రేపు అనబడే భవిష్యత్తు గురించి ప్రణాళికలు వేసుకుంటున్నారు. రేపు ఎలా బ్రతకాలన్న భయంతో తమ ఆత్మను రక్షించుకోవాలన్న ఆలోచన లేకుండా తమ శరీరాన్ని బ్రతికించుకోవడానికి చింతిస్తున్నారు. రేపటి రోజు మానవులకు క్రొత్తరోజు. రేపు ఇంతకముందు ఎన్నడూ రాలేదు. మరలా మన కొరకు రాదు. మనల్ని వెంబడిస్తూ, భయపెడుతూ వస్తున్న క్రొత్తరోజును చూసి భయపడవద్దు అన్నాడు ప్రభువు. రేపటిని గూర్చి చింతింపకుడి రేపటి దినము దాని సంగతులను గూర్చి చింతించును అన్నాడు. మనుష్యులు భయపడటానికి ముఖ్యకారణం దేవుని మరచిపోవటం. మనం మరణించేటంత వరకు మనల్ని విడువక ఎడబాయక కాపు కాస్తున్న దేవుని వాగ్ధానాన్ని గ్రహించకపోవటం. యెహోవా నా కాపరి అని నమ్మకపోవటం. కొందరు అన్ని విషయాలలో సమృద్ధిగా ఉన్నా, వారికి రేపు అనే విషయం ఆందోళన కలిగిస్తుంది. కొందరు వచ్చేవారం గురించి, మరికొందరు వచ్చే నెల గురించి, మరి కొందరు వచ్చే సంవత్సరం గురించి భయపడుతుంటారు. అందుకే ప్రభువు ఏనాటి కీడు ఆనాటికే చాలును అన్నాడు. అంటే మనం ఈ రోజు విషయం సంతృప్తి కలిగి ఉండమని. అన్నిటికంటే ముఖ్యమైనది మనం విడిచి వచ్చిన మార్గము మనం మరచిపోతుంటాము. మనం నడవబోయే మార్గాన్ని గురించి దిగులు పడటానికి కారణం ఇదే. కాబట్టి ప్రతి ఒక్కరూ ప్రభువునుబట్టి ధైర్యముగా ఉండమని మనవి చేస్తున్నాను.

దయచేసి చందా కట్టని వాళ్ళు, మీ సంవత్సర చందా కట్టి పత్రిక అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరుచున్నాను. మీరు నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేయదలచి నట్లయితే మా అకౌంట్ నంబర్‌కి ట్రాన్స్‌ఫర్ చెయ్యండి. K. Joseph, A/c No. 10957380353, SBI Main Branch, Ongole, IFSC Code SBIN0000890. మీరు ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేసినట్లయితే దయచేసి మాకు 9440217726 నంబర్‌కి ఫోన్ చేసి చెప్పండి లేదా మీ పేరు, పత్రిక అడ్రస్ లేబుల్ మీద మీ సీరియల్ నంబర్, ట్రాన్స్‌ఫర్ చేసిన మొత్తం SMS చెయ్యండి. దేవుడు మిమ్మును సదాకాలము దీవించును గాక! ఆమెన్!

–ఎడిటర్

**K. Joseph, SBI Main Branch, Ongole**
**A/c No. 10957380353**

| సీరియల్ నంబరు | |
|---|---|

సీరియల్

16

# బర్నబా

**(అపొస్తలుడు రెండవభాగం)**

**- కొడవటికంటి**

అరగంట తర్వాత పౌలు మేనల్లుడు వెళ్ళిపోయాడు. తర్వాత నాలుగు రోజులు అంతియొకయ సంఘ ప్రతినిధులు తీతును వెంటబెట్టుకొని ప్రభువు ఈ లోకంలో నడిచిన, ఆయనను సిలువ వేసిన చోటు, సమాధి చేయబడిన చోటు చూపించాడు.

తర్వాత ఒకరోజు కెద్రోను వాగు దాటి ఒలీవల తోటకి తీసికొని వచ్చాడు. అక్కడ నుండి బేతనియ వెళ్ళారు. అక్కడ మార్త, మరియ, లాజరు, సీమోనును కలిశారు. వారి ఆతిధ్యము తీసుకున్నారు. ఒకప్పుడు ధనవంతురాలైన మార్త ఇప్పుడు యెరూషలేములోని శిష్యుల సముదాయంతో కలసి బీదది అయిపోయింది. ప్రభువు మృతులలో నుండి లేపిన లాజరు యెరూషలేములోని శిష్యులతో కలసి సేవ చేస్తున్నాడు. ఒకప్పుడు కుష్ఠరోగియై స్వస్థత పొందిన సీమోను పెద్దవాడైపోయాడు.

కొన్ని రోజుల తర్వాత అంతియొకయ తిరుగు ప్రయాణం మొదలుపెట్టినప్పుడు మార్కు కూడ సిద్ధపడ్డాడు. పౌలు ఏమి మాట్లాడలేదు. అందరూ సంతోషంగా సిసారియా పట్టణం వెళ్ళే ఓడ ఎక్కి సెలూకయలో దిగి నడచి అంతియొకయ పట్టణము చేరుకున్నారు.

మరునాడు ప్రాతఃకాల ప్రార్థనకూటములో బర్నబా సంఘమంతటిని సమకూర్చిన తర్వాత యెరూషలేము సంఘ ప్రతినిధులుగా వచ్చిన యూదాను, సీలను సంఘానికి పరిచయం చేశాడు. యూదా లేచి యెరూషలేము సభలో చేసిన తీర్మానాలన్నీ వివరించి అక్కడ నుండి తెచ్చిన ఉత్తరం బిగ్గరగా చదివి వినిపించినప్పుడు సంఘస్తులలో సంతోషానికి అవధులు లేకుండా పోయింది.

తర్వాత ఒక నెల రోజులకే యెరూషలేము సంఘం నుండి కేఫా వచ్చాడు. ఆయనను చూడగానే పౌలు, బర్నబా చాలా సంతోషించారు. మార్కు మరీ సంతోషించాడు. యెరూషలేములో ఉన్నప్పుడు పేతురు శిష్యుడని అతనికి పేరు వుంది.

పేతురు ఈ సంఘము యొక్క ఎదుగుల చూచి చాలా సంతోషించాడు. కొద్ది సంవత్సరాల క్రితం సిసారియాలోని కొర్నేలి ఇంట్లో మాట్లాడుతూ "అన్యజాతి వానితో సహవాసము చేయుటయైనను అట్టివానిని ముట్టుకొనుట యైనను యూదునికి ధర్మంకాదు అని మీకు తెలియును. అయితే ఏ మనుష్యుడును నిషేధింపదగిన వాడనియైనను, అపవిత్రుడని యైనను చెప్పకూడదని దేవుడు నాకు చూపించి యున్నాడు" అని చెప్పాడు. అదేవిధంగా కేఫా అన్యజను లతో వారి సరసన కూర్చుండి భోజనం చేసేవాడు. ఈ విషయం పౌలుకి చాలా సంతోషం కలిగించింది.

ఒక నెల ఇలా గడచిపోయింది. సంఘస్తులందరు పేతురుని ఎంతో ప్రేమించారు. పేతురు అందరితో కలసి ఒకరైపోయారు. అందరు కలిసి భోజనం చేసేవారు. కొందరు యూదా క్రైస్తవులు యెరూషలేము నుండి అంతియొకయ వచ్చారు. వీరు ప్రభువు సహోదరుడును యెరూషలేము సంఘ కాపరియైయున్న యాకోబుకి సన్నిహితులు. పైకి ఎన్ని మాటలు చెప్పినా అన్యజనులు మీద ధర్మశాస్త్రమనే కాడిని మోపకూడదని చెప్పినప్పటికీ యూద క్రైస్తవులు మాత్రం పెద్దల పారంపార్యాచారములను అనుసరిస్తుంటారు.

కనుక పేతురు బర్నబాతో మాట్లాడాడు. యెరూషలేము నుండి వచ్చిన యూదా క్రైస్తవులు ఇక్కడ కొద్దిరోజులు మాత్రమే ఉంటారు. తర్వాత వెళ్ళిపోతారు. కనుక వచ్చిన వారు మనస్తాపం చెందకుండునట్లును తల్లి సంఘములో నున్న కుల ఛాందసులతో ఇబ్బందులు పడకుండునట్లు వాళ్ళు యెరూషలేము తిరిగి వెళ్ళే వరకు అన్యజనులలో నుండి

వచ్చిన విశ్వాసులతో కలసి భోజనం చేయవద్దు అన్నాడు.

ఆ సాయంకాలం పేతురు, బర్నబా, మార్కు మరియు యెరూషలేము నుండి వచ్చిన వారు వేరుగా ఒక గదిలో భోంచేస్తుంటే అంతియొకయ సంఘ అన్యజన విశ్వాసులు ఆశ్చర్యపోయారు. తమ ప్రియమైన కాపరి బర్నబాను విదేశస్థులు ఎత్తుకొని పోయినట్లుగా భావించారు. అయితే ఎవరూ ఆ విషయం మాట్లాడకుండా మౌనంగా ఉండి పోయారు. సంఘస్థులలో ఏదో మార్పు వారి ముఖాలలో కనిపిస్తుంది. పౌలుగారు చాలా ఆలోచించాడు. కారణం అర్థము కాలేదు.

పౌలు తన భార్య మీరా మరణ వార్త విని తార్సు వెళ్ళి వారం తర్వాత తిరిగి వచ్చాడు. ఆ సాయంకాలం తను తార్సు నుండి వచ్చేటప్పటికి ఈ మార్పు కనిపించింది. రాత్రి భోజనశాలకు వెళ్ళినప్పుడు ఈ సంగతి అర్థమైయింది. భోజనము అయ్యిందాక పౌలు మౌనంగా ఉండి అందరు కూడి ఉన్నప్పుడు పేతురు వద్దకు వెళ్ళి “కేఫాగారు, మీరు, కొంతమంది వేరుగా భోజనము చేయుచున్నారెందుకు?” అన్నాడు పెద్ద స్వరంతో. అందరూ ఇటు చూశారు. కొంతమంది దగ్గరగా వచ్చారు. పౌలు ముఖం జేవురించు కొని ఉంది. పేతురు ముఖం దీనంగా పెట్టి “ఆ విషయం తర్వాత మాట్లాడుకుందాం” అని ముందుకు కదలబోయాడు. కాని పౌలు మరికొంచెం స్వరం పెంచాడు. ఇంతకుముందు సంఘములో పౌలు ముఖం ఆ విధంగా ఎవరూ చూడలేదు. దూరంగా ఉన్న బర్నబా పౌలు కోపం చూచి ఆశ్చర్య పోయాడు. గబగబ పౌలు వద్దకు వస్తుంటే “నీవు యూదుడవై యుండియు, యూదులవలె కాక అన్యజనులవలె ప్రవర్తించు చుండగా అన్యజనులు యూదులవలె ప్రవర్తించవలెనని ఎందుకు బలవంతము చేస్తున్నావు?” అని అడుగుతుంటే...

బర్నబా దగ్గరగా వచ్చి ఏదో మాట్లాడబోతుంటే పౌలు బర్నబా వైపు చూచి “మనం జన్మము వలన యూదులమే గాని అన్యజనులలో చేరిన పాపులము కాము” అని పేతురు వైపు తిరిగి “మనుష్యుడు యేసుక్రీస్తునందలి విశ్వాసముతోనే గాని ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలమున నీతిమంతులుగా తీర్చబడరు” అని వెనక్కి తిరిగి వేగంగా తన గదిలోనికి వెళ్ళి తలుపులు బిగించాడు. ఇంతవరకు ఈ సంఘటన చూసి వినిన వారందరు మామూలు మనుష్యులుగా మారడానికి చాలా సమయం పట్టింది.

గదిలో మంచం మీద వెల్లకిలా పడుకొని, నా మనసు వికలమైంది. ఔను, అందరికంటే ఎత్తైన చోట ఉన్నవారినే అందరూ చూడగలరు. నేడు కేఫా చేసినది రాబోవు తరములందరికి మార్గదర్శకం. అయినా తను కొంచెం ఎక్కువగా ప్రవర్తించానా? అనుకుంటూ నిద్రపోయాడు.

మరునాడు నిద్రలేచినప్పుడు తన కనులు వాచి ఉన్నాయి. ఇది తరచు బహు బాధపెట్టే జబ్బు. మంచం మీద అలానే పడుకొని ఉన్నాడు. కొంచెం ఎండెక్కిన తర్వాత బర్నబా లోపలికి వచ్చాడు. “పేతురు ప్రయాణమయ్యాడు” అన్నాడు. పౌలు తన ముఖం ఇటు తిప్పాడు. బర్నబా తొందరపడుతూ “మరలా వచ్చిందా?” అని నాడి పట్టుకొని “జ్వరం కూడా ఉంది. నువ్వు పడుకో” అని మందు తెచ్చి ఇచ్చాడు. పౌలు నిద్రపోయాడు. ఏది ఏమైనా ఆ సంఘటన తర్వాత బర్నబా పౌలును సూటిగా చూడలేకపోయాడు. మొదటిది తన తప్పిదము తను యెరూషలేము యూదా క్రైస్తవులను లెక్కచెయ్యడం. రెండవది పౌలు తప్పిదం ప్రభువు ముఖ్య శిష్యుడైన పేతురుని పదిమందిలో మందలించటం.

**(సశేషం)**


**మీరు బ్యాంక్ అకౌంట్ ద్వారా చందా పంపవలసిన బ్యాంక్ అకౌంట్ వివరాలు**

| | |
|---|---|
| **Name** | **: K. Joseph** |
| **A/c Number** | **: 10957380353** |
| **Bank** | **: State Bank of India Main Branch, Ongole** |
| **IFSC Code** | **: SBIN0000890** |

మీ చందాను నెట్‌బ్యాంకింగ్ ద్వారానే పంపాలి. చందా పంపిన తర్వాత 9440217726 కి ఫోన్ చేసి చెప్పాలి లేదా మీరు కట్టిన మొత్తము, ట్రాన్‌సాక్షన్ నంబరు మెసేజ్ చెయ్యాలి.

# నేను నీతో చెప్పలేదా?

నేను నీతో చెప్పలేదా? ని యేసు ప్రభువు - మార్తతో అన్నాడు. వ్యక్తిగతముగా మార్తను యేసుప్రభువు అడిగిన ప్రశ్న? " నీవు నమ్మిన యెడల దేవుని మహిమను చూతువు" ఈ మాట ఎన్నిసార్లు మార్తకు ఆయన చెప్పేడో! దాదాపు మూడు సంవత్సరముల కాలములో ఆయన ఎక్కువ సమయము బస చేసిన ఇల్లు ఆయన వ్యక్తిగత ప్రసంగాలు చేసిన వ్యక్తులు -ఈ లోకములో ఆయన సంచరించి నప్పుడు 4 రోజులు క్రితం చనిపోయి సమాధిలో ఉండిన మృతునికి జీవం ఇచ్చే కార్యమునకు ఏర్పరచబడిన సమయములో-మార్త దేవుని క్రియకు అడ్డం వచ్చినప్పుడు యేసు పలికిన మాట, వేసిన ప్రశ్న-నేను నీతో చెప్పలేదా?

యేసు బిడ్డల కొరకు - అంటేఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారి నిమిత్తము సృష్టి సమస్తము ఏర్పరచబడినది. ఆయన ఎన్నుకొనిన వారి ద్వారా తన 'మహిమ'ను లోకములో ప్రత్యక్షపరచవలెనని దేవుని సంకల్పము.

మార్త ఇంటిని ఆయన ఎన్నుకొనినప్పుడు, అందుకై లేక మార్తకు దేవుని మహిమను చూపుటకు ఆయన బేతనియకు రావటానికి ఆలస్యము చేసాడు. ఆ సంగతి గ్రహించక, యేసుని ప్రేమను గ్రహించక, మార్త మరియ ఆయనతో మాట్లాడిన వైనము ఆయనకు కన్నీళ్ళు తెప్పించినవి. చివరికి లాజరును సమాధిలో నుండి ఆయన పిలువబోతే మార్తే అడ్డము వచ్చినది.

ఆయనను విశ్వసించి రక్షింపబడి రక్షణ జీవితాన్ని కొనసాగిస్తున్న మనకు-మన ద్వారా ఇతరులకు దేవుని మహిమను చూపించుటకు మన జీవితంలో దేవుడు ఏర్పరచిన దుఃఖపూరిత వాతావరణమును- సాతాను పెట్టే శోధనలు అని అనుకోరాదు.

బైబిలులోని అన్ని పాత్రలు దేవునికి లోబడిన ప్రతి జీవితము- దేవుని చేతనే నడిపించబడి జయకరముగా ముగిసినవి.

కనుక మనము ప్రభువును వెంబడించేవారమైతే మన జీవితములో ప్రతి కష్టము ద్వారా దేవుని మహిమను చూస్తాము. దేవుని మహిమను చూడగోరుటయే దేవుని బిడ్డ యొక్క ఆరాటమైయుండాలి. అందుకు మనకు కావలసిన ఓర్పు, నిరీక్షణ కొరకు ఆయన వైపు మనం చూస్తే -నేను నీతో చెప్పలేదా? అని ఆయన మనలను బలపరుస్తుంటాడు.

ఈ లోకములో మనలను ఓదార్చ గలిగినా, బలపరచగలిగినా, స్వస్థపరచగలిగినా, యేసు పలికిన పలుకులే- నాలుగు సువార్తలలో ఆయన నోటిలో నుండి వచ్చిన మాటలు ఉన్నవి. వాటిలో ఏమాటనైనా సరే ఎన్నుకొని ధ్యానించడం మనం అలవాటు చేసుకొంటే ఏ మానవుని యొద్దకు ఆదరణకై పరుగెత్తము విచారములలో, సంకటములలో, ఆర్థిక ఇబ్బందులలో, అవమానములలో కృంగినప్పుడు యేసును జ్ఞాపకము చేసికొంటే, ఆయన ఉదయాన్నే శిష్యులతో బయలుదేరి దాదాపు 25 మైళ్ళు నడిచి బేతనియ చేరినది మార్తను మరియను పరామర్శించ టానికి కాదు. ఈ నాలుగు రోజుల నుండి వారు పొందిన అవమానమును, యేసు నిమిత్తమైన నిందను సహోదరుని పోగొట్టుకొనిన దుఃఖమును తీసివేసి వారు పోగొట్టుకొనిన వన్నీ తిరిగి వారికి సమకూర్చుటకే, ఆయన శక్తికి హద్దు గలదా?

**అప్పుడు నేను యెహోవాననియు నాకొరకు కనిపెట్టుకొనువారు అవమానము నొందరనియు నీవు తెలిసికొందువు (యెషయా 49:23).**



# క్రైస్తవులు భయపడతగునా?

రెవ.డా॥ కె.జోసఫ్

వారికి ఎందువలన విశ్వాసము లేకుండినది? జనసమూహమునకు నిత్యం బోధిస్తున్న విషయాలను వీరెందుకు జీవితంలో అనుసరించటం లేదు అని అడిగాడన్నమాట. ఆయన చేస్తున్న కార్యముల మధ్యలో శిష్యులున్నారు. కాని ప్రతి నిత్యము వారి జీవితములో ఎదుర్కొనే సమస్యలతో లేక పరిస్థితులతో దేవుని రాజ్యమును అనుసంధించాలని, వారేమి అనుకోవటంలేదు. యేసు నిత్యం మాట్లాడుతున్న మాటలను తమ హృదయంలోనికి తెచ్చుకోవటానికి వేరే ప్రయత్నము చెయ్యటంలేదు.

తను ఇప్పుడు సముద్రపుగాలి, నీరు విషయం మాట్లాడినట్లే తన శిష్యులు కూడా చేసియుండవలసినదని తన శిష్యులకు బోధిస్తున్నాడు. వారందరు ఆయన విశ్వాసము ద్వారా చేస్తున్న పనులు చూస్తున్నారు కాని వారి విశ్వాసాన్ని పరీక్షించుకోవాలన్న తలంపు కూడా వారికి లేదు. దేవుడు ఏదో ఒక క్రియ చెయ్యాలని మోషే ఎదురు చూస్తుంటే దేవుడు మోషేని కోప్పడ్డాడు. మోషే తన చేతిలో కర్రను పైకెత్తి సముద్రము రెండుగా విడిపొమ్మని చెప్పాలని దేవుడు యోచిస్తున్నాడు. ఆ పని మోషే మాత్రమే చెయ్యాలి. దేవుని కర్రలో ఆయన శక్తి ఇమిడ్చి మోషేకి కర్రను ఇచ్చాడు. దానిని మోషే ఉపయోగించ వలసి యుండెను. దేవుడు మనకు ఇచ్చిన దానిని విశ్వాసముతో ఉపయోగించవలెను. పాతనిబంధన ద్వారా శిష్యులు దేవుడు తన బిడ్డలు భయములేకుండా విశ్వాసముతో కార్యసాధకులైయుండాలని కోరుకుంటున్నాడు.

దైవుని సైన్యాన్ని తిరస్కరించి సున్నతిలేని ఫిలిష్తీయ రాక్షసునితో తాను అతని తలనే కాక మిగిలిన రాక్షసుల తలలన్నిటిని తీసేస్తానని చెప్పాడు దావీదు – యేసు శిష్యులు భయపడకుండా ఉండటానికి ఋజువులు చాలా ఉన్నవి. ఒకటి – దేవునికుమారుడు వారి దోనెలో ఉన్నాడు. రెండవది పాతనిబంధనలో విశ్వాస అనుభవాలన్ని వారికి తెలుసు. అదీకాక రోజు యేసు వారికి క్రియారూపముగా విశ్వాసము విషయం చూపిస్తున్నాడు. అటువంటప్పుడు శిష్యులను మీ విశ్వాసమెక్కడ? అని అడగటంలో అర్థం ఉన్నది. వారు భయపడటానికి కారణం లేదు.

ఇక మన విషయం ఏమిటి? పర్వతాలతో మాట్లాడేశక్తి ప్రభువు మనకిచ్చియున్నాడా? సంపూర్తిగా ఇచ్చాడు. ఆత్మ యైన దేవునిక మించిన శక్తి ఎక్కడాలేదు. ప్రతి విశ్వాసి ఆ దేవుని యొక్క ఆత్మీయ శక్తి కలిగివున్నాడు. అదే అతని నిత్యజీవమునకు తార్కాణము. అంటే దాని అర్థమేమంటే – యేసుప్రభువులోనికి మనం బాప్తీస్మము తీసుకొనుట మాత్రమే కాక పరిశుద్ధాత్మ దేవుడు మనలో నివశించి యున్నాడు. మనము దురాత్మలను ఎదురైనప్పుడు వాటిని గద్దించగలము, వెళ్ళగొట్టగలము.

నీవెంతకాలము నుండి క్రైస్తవుడవై యున్నావు? నీ అవసరములన్నియు ఎల్లవేళల ప్రభువు సమకూర్చు చున్నాడా? ఇకమీదట ఆయన అలాగ చెయ్యడేమోనని భయపడుచున్నావా? అలాగ భయపడుతుంటే యేసు యెదుట ఒప్పుకొని క్షమాపణ పొందండి. తప్పిదములో ఉండి ఉన్నదున్నట్టు లేకపోతే ఏదైనా పాపములో ఉండి ఉన్నావన్నమాట.

మనం పాపములో ఉన్నంతకాలం ఆయన మనకొరకు వేచివుంటాడు. మనం ఆ పాపము నుండి విముక్తి పొందాలని కోరుకుంటే – ఆయన సహాయం చేస్తాడు.

నీకు ప్రార్థన జీవితము లేకుంటే విశ్వాసము పని చేయదు. పశ్చాత్తాపపడి దేవుని ఆత్మతో కలసినడవటం

పరలోకమునకు చేర్చు దారి – అదే నిజమైన శాశ్వతమైన దారి. మీ విశ్వాసము ఎక్కడ అని యేసు శిష్యులను అడిగాడు.

యేసు నడిపించిన మీటింగులన్నిటిలో శిష్యులు ఉన్నారు. ఒకరోజు తర్వాత మరొకరోజు ఆయన విశ్వాసము ద్వారా చేస్తున్న క్రియలను వారు చూస్తున్నారు. వారు ప్రతిరోజు 24/7 ఆయనతో ఉన్నారు. ఆయన క్రియలు ఎలా ఉన్నాయో చూస్తున్నారు. వారికున్న విశ్వాసాన్ని పరీక్షించుకోవాలన్న ఆలోచన కూడ వాళ్ళలో ఆయన చూడలేదు. అయితే ఏమయింది? 4:41 వచనము ప్రకారం వారు మిక్కిలి భయపడ్డారు. వారు భయపడినందున వారి భయము పదంతలు అయింది. ఆయన గద్దింపుతో వారికి నెమ్మది కలిగింది. దేవుడు నీకు ఏదైనా ఆజ్ఞ ఇచ్చినప్పుడు అంటే భయపడ వద్దు అని అన్నాడనుకోండి – నీవు అలా చెయ్య టానికి కావలసిన శక్తి ఆ మాటలోనే ఉన్నది. నీవింకను భయపడుతుంటే–నీవు భయపడకుండా ఉండ టానికి నీ శక్తికి అడ్డుగా ఉన్నదేదో సరిచూసుకో. అన్నిటికంటే ముందు నీవు సరి చూసుకోవలసినది నీ రక్షణ–నీవు రక్షించబడ్డావా? ఎందుకంటే దేవుని యొక్క వాగ్దానాలన్ని ఆయన బిడ్డలకే పరిమితము. దేవుడు ఎవరిని మోమాటపడి చెయ్యడు. దేవుడు అబద్ధ మాడడు అని గ్రహించుటకు నీకు ఆయన గ్రంధములో సరియైన అనుభవముఉన్నదా?

**తీతు 1:2**

2. నిత్యజీవమునకై రక్షణ, ఈ ప్రపంచము పుట్టక ముందే వాగ్దానము చేశారు. ఆయన ఎన్నడు అబద్ధ మాడడు. దేవుడు అబద్ధమాడడు. దేవుని కుమారుడైన యేసును అంగీకరించిన వారందరికి వాగ్దానము చేశాడు. మనము మారుమనస్సు పొంది నిత్యజీవమునకు వారసులమైతే మనం మరణిస్తాము అనే భయము రాదు. చనిపోయే విషయం నీవు భయపడుతున్నావంటే ముందు చెప్పిన వాగ్దానాల విషయం నీవు ధ్యానించలేదన్నమాట. దేవుని వాక్యము నీ అంతరంగములో స్థిరపడేంత వరకు ఆ వాక్యాన్ని ధ్యానించలేదన్నమాట.

దేవుడు మన ఆత్మలతో సంబంధము పెట్టుకుంటాడు కాని చదువు సంధ్యలతో అనుభవముతో సంబంధము ఉండదు. నీ ఆధ్యాత్మిక జ్ఞాపక బ్యాంకులో దైవ వాక్యము లేని యెడల పరిశుద్ధాత్మ దేవుడు మనం ప్రయాణించ వలసిన మార్గములో ఎలా నడిపించగలడు? బైబిలులో మనం ఏది చదివి నేర్చుకొని దాచుకున్నామో వాటి ద్వారానే మనతో సంబంధము కలిగి ఉంటాడు.

(మన శరీరములకు మెదడు ఎలాగున్నదో మన ఆత్మకు ఆత్మీయ మెదడు ఉంటుంది. శరీర మెదడుకు ఆత్మీయ మెదడు అంటు కట్టబడి ఉంటుంది. ఇక్కడ పరిశుద్ధాత్మ మనతో కలుసుకొని మనల్ని నడిపిస్తాడు.)

దేవుడు ఎన్నడు అబద్ధమాడడు అని స్థిరముగా నమ్మిన తర్వాత రోమాపత్రిక 2:11 దేవునికి పక్షపాతము లేదని చదివిన తర్వాత దేవుడు అంటే ఏమిటో సరియైన భావము కలిగి ఉంటావు. దేవుడు అబద్ధమాడడు అని తన పిల్లలం దరిని ఒకే రకముగా ప్రేమిస్తున్నాడు అను ఈ రెండు విష యాలు నీ విశ్వాస జీవితములో ఈ రెండు ఆలోచనలు ఎల్ల ప్పుడు నీవు ఆలోచిస్తూ ఉంటే నీవెన్నడును భయపడవు. ఈ విషయాల్లో దేనినైనను నీవు అనుమానించని యెడల దేవుడు ఎన్నడును అబద్ధమాడడని, పక్షపాతముతో కొందరిని ఎక్కువ ప్రేమించి కొందరిని తక్కువ ప్రేమించడని, వాక్యములో ఉన్న అన్ని ఆశీర్వదాలు యధార్ధమని నమ్ముతావు.

ఈ ప్రపంచమునకు ఏం జరుగబోతున్నదో అనే అను మానమును నా జీవితములో ఆనందపారవశ్యము పొంద లేను అనే భయాలను పారద్రోలాలంటే ముందు నీవు దైవ వాక్యమును రాత్రింబవళ్ళు ధ్యానిస్తూ దానిలో జీవించాలి. మూడవదిగా దేవుడు తన బిడ్డలనందరిని సమానమైన ప్రేమతో ప్రేమిస్తున్నాడు అనే మాటను పెద్దగా మననము చేసుకుంటూ అవి మన ఆత్మలో ఒక భాగమై యుండేట ట్లుగా ధ్యానించాలి.

దేవుడు పక్షపాతి కాడనే దానికి ఈ క్రింద బైబిలులో ఉదాహరణలు చూడండి. దానియేలు 10:12, 2దినవృ త్తాంతము 10:7, కీర్తనలు 82:2, మత్తయి 22:14, లూకా 20:23, అపొ.కార్య. 10:34, గలతీ 2:6, ఎఫెసీ 6:9, కొలస్సి 3:11, 3:25, యాకోబు 2:9, పేతురు 1:17.

బాగా అనుభవజ్ఞుడనైన మనస్తత్వ శాస్త్రవేత్తగా నేను చెప్పేదేమంటే దేనినైనా మాటిమాటికి క్రమం తప్పకుండా ధ్యానిస్తే దానిని విశ్వసించకుండా ఉండలేము.

ఇది ఎలా ఉంటుందంటే బంకమట్టి బాట మీద మాటిమాటికి బండి నడిపించినట్లుంటుంది. బండి చక్రము అంత గట్టిపడి ఎండి అలవరచబడినదన్నమాట. దేవునికి మహిమ కలుగునుగాక! అదేమనకు కావలసింది. దేవుని యొక్క వాగ్దానాలు నెరవేర్చబడుటకు శక్తి ఎక్కడున్నదో అక్కడ మనం అతుక్కుని ఉండాలి.

**మొదటి భాగము పొడిగింపు :** పోయినసారి మనం ధ్యానం చేస్తూ మార్కు 4:35-41వద్ద ఆగాము. యేసుప్రభువు దోనె వెనుకభాగమున నిద్రించుచుండెను అని జ్ఞాపకము చేసుకోండి శిష్యుల సంగతి పట్టించుకోవద్దు. ఎందుకంటే వారు చాలా అలజడి చెందియున్నారు. మనం వారివలె ఉండకూడదు.

ప్రస్తుత అలజడి కలిగిన పరిస్థితులలో నేను మునిగి పోను చచ్చిపోను, నా శత్రువునుండి నన్ను కాపాడే యేసు నన్ను విడిపిస్తాడు. ఆయన నన్ను యేమి చెయ్యాలను కున్నాడో అది పూర్తిచేస్తానని వాగ్దానము చేశాడు. మన తండ్రి మనలను ఏమి చేయమని కోరుచున్నాడో పౌలుగారు వివిధ సంఘాలకు వ్రాసిన ఉత్తరాలలో వాటిని వ్రాసి ఉన్నాడు. కోపపడవద్దు, కుళ్ళుబోతుగా ఉండవద్దు అని మొదలైనవి వ్రాసి ఉన్నాడు. అవి చదవమని నా సలహా (కొలస్సి 3:8) మన అవసరాలకంటే ఇతరుల అవసరాలు తీర్చటం, భూసంబంధమైన వాటిమీద మనసు నిలుపకుండా పైనున్న వాటిమీదనే మనస్సు పెట్టవలెను (కొలస్సి 3:2) ఎందుకంటే మన నివాసము దేవుని ఇంటిలోనే ఉన్నది. మరొక మాటలు చెప్పాలంటే బైబిలు గ్రంథము యేసు యొక్క మనస్సును దేవుని చిత్తమునై యున్నది.

కాబట్టి మనం దేవునికి ఇష్టము కలిగించే వేమిటో తెలుసుకొనుటకు బైబిల్ గ్రంథమును ఎన్నో ఎన్నోసార్లు చదివి వాటి ప్రకారం నడుచుకొనవలయును. మీరు వినువారు మాత్రమైయుండి మిమ్మును మీరు మోసపుచ్చు కొనక - వాక్య ప్రకారము ప్రవర్తించువారునై యుండుడి. (యాకోబు 1:22)

శిష్యులు యేసుప్రభువును నిద్రలేపి వారిని కాపాడమని అడిగారు. వెంటనే ఆయన లేచి అక్కడి పరిస్థితిని తన అదుపులోనికి తీసుకున్నాడు. ఈ పని మనమే చేయవలసి ఉన్నది. ఏదైన సమస్య ఉత్పన్నమైనపుడు అవి ఇబ్బంది కరముగా మారినపుడు ఆ పరిస్థితి మనం అదుపులోనికి తీసుకొని అందుకు కారకులైన దురాత్మలను గద్దించి వెళ్ళగొట్టాలి. ప్రతి సమస్యకు ఏదో ఒక దురాత్మ మూలము అయి ఉంటుంది.

దురాత్మలను గద్దించటం ప్రార్థన కాదు. యేసుప్రభువు గాలిని గద్దించిన తర్వాత సముద్రముతో నిమ్మళించమని చెప్పాడు. ఇది ప్రార్థన కాదు. ఇది ప్రార్థించుటకు సమయము కాదు. తుఫానుకు ముందు విశ్వాస గృహమును కట్టుకొను టకు ప్రార్థించవచ్చును. దేవుడు నిన్ను విడిపించ గలడు కాని తుఫానులో నీవు ఇల్లు కట్టలేవని గుర్తుంచుకో. విశ్రాంతి గాను నిమ్మళంగాను ఉన్నప్పుడే నీవు ఇల్లు కట్టగలవు.

మన జీవితము అన్నిటికి యేసుప్రభువే మార్గదర్శి. తుఫానులో ఆయన ప్రార్థించలేదని గమనించండి. ప్రార్థన కూటాలకు మధ్యలో ఆయన ప్రార్థించేవాడు అని మనకు ధర్మశాస్త్రము చెప్పియున్నది. కాని ఇది ప్రార్థన చేసే సమయము కాదు. శిష్యులు ఆయనను నిద్రలేపిన వెంటనే లేచి ప్రార్థించేవాడు. చాలామంది క్రైస్తవులు వారి దుః ఖసమయములో విపరీతముగా ప్రార్థిస్తుంటారు ఏమంటే అపాయము రాకముందే వారు వాక్యమును ఎక్కువగా ధ్యానించాలి. విశ్వాస శక్తిని పొందాలి. ఇది ప్రార్థన సమయం కాదు. మనము ఏమి చెయ్యాలో అది యేసు చేశాడు. ఆ సమస్యతో మాట్లాడి సాతానును గద్దించటం ఆయన ఏది అవసరమో ఆ విధంగా ఆజ్ఞాపించాడు. ప్రార్థించటానికి సమయం ఉంది. మాట్లాడటానికి సమయం ఉంది.

మాట్లాడవలసిన సమయములో నువ్వు ప్రార్థించవద్దు. నువ్వు ప్రార్థించవలసిన సమయములో మాట్లాడవద్దు. యేసు తన తండ్రికి ప్రార్థించలేదు. ఆయన గాలితో మాట్లాడు తున్నాడు. ఈ గాలి ఓ పర్వతము తోను లేక మనల్ని చుట్టుకొనే అడ్డంకులతో పోల్చవచ్చును. ధర్మశాస్త్రములోని విడుదలకైన వాగ్దానాలు ఇస్తున్నాను. మార్కు 11:22-24, మత్తయి 21:21, లూకా 17:6, జకర్యా 4:7, వీటిని ధ్యానిస్తూ చదవండి.

**(ఇంకావుంది)**

స్త్రీల విభాగము

# మార్త



శ్రీమతి కె. రేచల్ జోసఫ్,
హన్నా ఉమెన్స్ ప్రెసిడెంట్

బేతనియ అనే గ్రామంలో మార్త అను ఒక స్త్రీ ఉంది. ఆమెకు మరియ అనే ఒక సహోదరి లాజరు అనే ఒక తమ్ముడు కూడా ఉన్నారు. వీరు ముగ్గురూ ఒకే ఇంటిలో ఉంటారు. ముగ్గురిలో మార్త పెద్దది. అందుకే ఇంటి పనులన్ని చూసుకోవడం, వంట పనులన్నీ చేసుకోవడం ఆమెకు అలవాటయి పోయింది. చాలా చురుకైంది. ఎవరైనా ఇంటికి అతిథులొస్తే మరిన్ని మధురమైన వంటకాలు చేయడంలో ఆమెకామే సాటి. మరియ ఆమె కంటె చిన్నది గనుక, మార్త పనులన్ని చేసేస్తుంది గనుక ఆమెకు పనులలో అంత నేర్పరి తనం లేదు. లాజరు వారి ముద్దుల తమ్ముడు. అక్కలు చెప్పిన పని చేయడమే అతనికి తెలిసింది.

"బేతనియ" యెరూషలేము దగ్గరగా యెరికోకు పోయే మార్గంలో ఉంది. యేసుప్రభువు ఆ మార్గాన తరచుగా వెళ్తుండేవాడు. ఆయన బోధలు వీరు ముగ్గురూ తరచుగా వినడానికి అవకాశం దొరికింది. ఆయన ప్రేమగల వాక్కులు వీరిని చాలా ఆకర్షించాయి. అందుకే ముగ్గురూ ప్రభువును బాగా ప్రేమించారు. ప్రభువు బేతనియకు ఎప్పుడు వచ్చినా వీరి ఇంటికి తప్పక వచ్చి వెళ్ళే అలవాటు. ఎందుకంటే మార్త తప్పక ఆయనను తమ ఇంటికి భోజనానికి ఆహ్వానించేది. ఇక ఆయన ఇంటికి వచ్చినపుడు ఎన్నెన్ని వంటకాలో విసుగు లేకుండ ఆయనకు చేసి పెట్టేది. ఒక్కొక్కసారి మరీ విస్తార పని పెట్టుకొని సతమతమయ్యేది.

ఒకసారి ఇలాగే ప్రభువును భోజనానికి పిలిచింది. ఆ వేళ ఆయన మీద ఉండే ఆరాధన భావంతో ఏమేమో చేసి పెట్టాలనే ఆరాటంతో విస్తారమైన పని పెట్టుకొని చాలా పనుల వలన కంగారు పడిపోతూఉంది. అటు చూస్తే తన చెల్లి మరియ ఆయన దగ్గర కూర్చొని ఆయన మాటలు వింటూ ఉంది. మార్తకు కాస్త కోపం ఎక్కువేనేమో మరియ అలా నెమ్మదిగా కూర్చొని ఉండడం చూస్తే కోపం ఇంకా ఎక్కువైంది. అప్పుడు మరియతో ఆమె ఏమీ అనలేదు కాని సరాసరి ప్రభువు దగ్గరికొచ్చి "ప్రభువా! నేను ఒంటరిగా పనిచేస్తూ ఉంటే మరియ నన్ను వదిలిపెట్టి ఉండడం నీకు బాధగా లేదా? కాస్త నాకు సహాయం చేయమని చెప్పు (లూకా 10:40) అని ప్రభువుకే చెప్పింది. వెంటనే ప్రభువు ఆమెకు ఏం చెప్పాడంటే "మార్తా, మార్తా నీవు చాలా పనులు పెట్టుకొని ఆలోచిస్తూ తొందరపడిపోతున్నావు. కాని అవసరమైంది ఒక్కటే, అదే ఉత్తమమైన మార్గం మరియ ఏర్పరచుకుంది. అది ఆమె దగ్గర నుండి తీయడానికి వీల్లేదు" అని చెప్పాడు. మార్తకు కొంచెం తొందరపాటేగాని ప్రభువు మాటల యందు విశ్వాసమూ, నమ్మకమూ ఎక్కువే. అందుకే అవసరమైన ఉత్తమ మార్గం. ఆయన పాద సన్నిధే అని బాగా అర్థం చేసుకొని మరికేమీ మాట్లాడ కుండానే ఊరుకుంది. మార్త, విస్తారమైన పని పెట్టుకున్నది ప్రభువు కొరకే. అనేకమైన పనులను గూర్చి తొందరపడడం ప్రభువు కొరకే. మన పనుల భారం అంతా ప్రభువు సన్నిధిలో పెడ్తే అది ఎంత ఉత్తమమైన మార్గమో ప్రభువు చక్కగా చెప్పాకే అర్థం చేసుకోగలిగిందేమో!

**నీ పనుల భారము యెహోవా మీద నుంచుము. అప్పుడు నీ ఉద్దేశ్యములు సఫలమగును (సామె 15:3)**

ఒకసారి వాళ్ళతమ్ముడు లాజరు బాగా జబ్బు పడ్డాడు. ఎన్ని ప్రయత్నాలకీ అది తగ్గుముఖం పట్టలేదు. అక్కచెల్లెళ్ళిద్దరూ బాగా కంగారుపడ్డారు. వెంటనే ప్రభువుకు కబురు చేశారు. ఇదిగో నీవు ప్రేమించిన లాజరు జబ్బు పడ్డాడని. కాని ప్రభువు వెంటనే రాలేదు. పైగా 'ఈ వ్యాధి మరణం కొరకు రాలేదు గాని దేవుని కుమారుడు మహిమ


పరచబడ్డానికే వచ్చిందంటూ" మరో రెండు రోజులు అక్కడే ఉండిపోయాడు. ఆ తరువాత బేతనియ గ్రామానికి ఆయన వచ్చేటప్పటికి లాజరు చనిపోయి సమాధి చేయబడి నాలుగు రోజులైపోయింది. ప్రభువు గ్రామంలో ప్రవేశింప గానే ప్రభువు కొరకు ఆత్రుతతో కనిపెడుతున్న మార్తకు ఎలా తెలిసిందో గాని పరుగెత్తుకొని తానే ఆయన దగ్గరకు వెళ్ళింది. "ప్రభువా, నీ విక్కడ ఉంటే నా తమ్ముడు చనిపోక పోయేవాడు. ఇప్పుడైనా నీవు దేవుడ్ని ఏమడిగినా ఇస్తాడని నాకు తెలుసు అంది. అప్పుడు యేసుప్రభువు నీ సహోదరుడు మళ్ళీలేస్తాడు అని చెప్పాడు. అంత్య దినమున పురుత్థాన దినమున లేస్తాడని తెలుసు అని చెప్పింది మార్త. మార్తకు ప్రభువు యెడల విశ్వాసం ఉంది. కాని ఒక అద్భుత కార్యం అప్పుడే అక్కడే జరుగుతుందని గ్రహించలేక పోయింది. అందుకే యేసు చెప్పాడు.

**"పునరుత్థానమును జీవమును నేనే. నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రతుకును. బ్రతికి నాయందు విశ్వాసముంచువాడు ఎన్నటికి చనిపోడు. ఈ మాట నమ్ముచున్నావా" అని ఆమెను అడిగాడు (యోహాను 11:25,26)**

కొన్ని వేల సంవత్సరాల క్రితం పునరుత్థానమును జీవమును నేనే అనే ఈ గొప్ప మాట మొదటిగా యేసు చెప్పింది మార్తతోనే. ఈ గొప్ప మాటతోనే క్రైస్తవ లోకమంతా ఎంతో ఆదరింపబడుతూ ఉంది. ఈ గొప్ప సత్యం క్రైస్తవ్యానికే ప్రత్యేకం. గొప్ప బలం. ఆయన యందు విశ్వాసముంచువాడు ఎన్నటికీ చనిపోడు అనే మాట క్రీస్తును నమ్మిన వారికి ఎంతో ధైర్యాన్ని బలాన్ని ఇస్తుంది. ఈ గొప్ప సత్యం మార్త ద్వారానే బయల్పడింది. "ఈమాట నమ్ముచున్నావా?" అని మార్తను ప్రభువు అడుగగానే "అవును, ప్రభువు నీవు ఈ లోకానికి రావలసిన దేవుని కుమారుడైన క్రీస్తువు" అని నమ్ముతున్నానని చెప్పింది (యెహాను 11:27). యేసుప్రభువు మరియ దగ్గరకు వచ్చి వారి దుఃఖాన్ని చూసి వారితో పాటు కన్నీళ్ళు రాల్చాడు. తరువాత వారిని ఓదార్చి ఆత్మలో మూలుగుచు అతనిని ఎక్కడ ఉంచారని అడిగి సమాధి దగ్గరకు వచ్చాడు. సమాధి మీద ఉన్న రాయి తీసివేయుడని చెప్పగానే మార్త ఆయనతో ప్రభువా! చనిపోయి నాలుగు దినములయింది కదా, ఇప్పటికి వాసన కొడుతుంది అని చెప్పింది. ఇంత చక్కగా క్రీస్తును నమ్మిన ఆమెకు మృతతుల్యమైన సమాధి దగ్గర కొంత విశ్వాసం సడలింది. యేసుప్రభువు మరోసారి మార్తను హెచ్చరించవలసి వచ్చింది. "నీవు నమ్మిన యెడల దేవుని మహిమ చూతువని నేను నీతో చెప్పలేదా?" (యోహాను 11:40) అని ఆమెతో అన్నాడు. సమాధి మీద నుండి ఆ రాయిని తీసివేసిన తరువాత ప్రభువు కన్నులు పైకెత్తి దేవుని కృతజ్ఞతతో స్తుతులు చెల్లించి 'లాజరూ, బయటకు రమ్మని బిగ్గరగా కేక వేయగానే చనిపోయిన లాజరు బ్రతికి లేచి బయటకు వచ్చాడు. మార్త, మరియ చనిపోయిన తమ్ముని బ్రతికించిన ప్రభువు యెడల మరింత యెక్కువగా కృతజ్ఞతతో ఆయనను స్తుతించారు. మరియ ఎల్లప్పుడు ఆయన పాదాల దగ్గర కూర్చొని ఎన్నో ఆధ్యాత్మిక సత్యాలు తెలుసుకుంటూ ఉంది. మార్త ఎప్పుడూ పనుల తొందరలలో ఉన్నా ప్రభువు ఆమెను అలాగే వదిలి వేయకుండా సమయం వచ్చినపుడు ఆమెకు ప్రత్యేకంగా బోధిస్తూ ఉండడం ఆమె యెడల కూడా ప్రభువు యెంత శ్రద్ధ కలిగి ఉన్నాడోబాగా అర్ధం అవుతూ ఉంది. అందుకే ఇప్పుడు మార్త మరియ కూడా ఆయన యెడల మరింత కృతజ్ఞత గలవారై తను కృతజ్ఞతను ప్రదర్శించడానికి సమయం కోసం చూస్తూనే ఉన్నారు.

పస్కా పండుగకు ఆరు దినాలు ముందుగా యేసు మళ్ళీ బేతనియ గ్రామానికి వచ్చారు. అక్కడివారు ఆయనకొక విందు ఏర్పాటు చేశారు. తన ఇంట్లోనే కాక యెక్కడ విందు జరిగినా చాలా ఆసక్తిగా అక్కడ చేరి పనులు చక్కబెట్టడం మార్తకు చాలా ఇష్టం. పైగా ప్రభువు అక్కడకు వస్తున్నాడు. అది ఆయన కొరకు ఏర్పాటు చేసిన విందు. అందుకే మరింత ఆసక్తితో కృతజ్ఞతతో అక్కడికి చేరి ఆయనకు ఉపచారము చేయసాగింది. మరియ చాలా విలువైన అచ్చజటామాంసి అత్తరు బుడ్డి తీసుకొని వచ్చి పగులగొట్టి ఆయన తల మీద పోసింది. యూదా ఇస్కరియోతు మొదలగు వారు అంత విలువైన దానిని పేదల కొరకు ఇవ్వలేదని సణిగినా మరియ తన శక్తి

**...మిగతా 17వ పేజిలో**



బ్రదర్ కె.సామ్రాట్

# ఏడు సంఘాలు

## లవొదికయ సంఘము

**(నులివెచ్చని సంఘము. ప్రకటన 3:14-22)**

**చెడు విషయాలు :** "నీ క్రియలను నేనెరుగుదును, నీవు చల్లగానైనను వెచ్చగానైనను లేవు. నీవు చల్లగానైనను వెచ్చగానైనను ఉండిన మేలు" (15వ). ప్రభువు వారి క్రియలను ఎరిగియున్నాడు. ఒక్క స్ముర్న సంఘం మరియు పెర్గములతో మాత్రమే ఈ మాట పలుకలేదు. మిగతా 5 సంఘాలతో క్రియలు గురించి మాట్లాడుతున్నాడు. అయితే వీటిలో క్రియలు బాగున్నాయని కొన్నిటితోను, నీ క్రియలు సంపూర్ణంగా లేవు అని మరి కొన్నిటినితోను చెప్పాడు. అయితే ఇక్కడ లవొదికయలో ఒక్క సుగుణం కూడా లేదు. లవొదికయ కంటే తుయతైరే నయం. ఎందుకంటే అక్కడ క్రియలన్ని మంచివన్నాడు. సార్దీసుతోనైతే నీ క్రియలు నా దేవుని యెదుట సంపూర్ణమైనవిగా కనబడలేదు అన్నాడు. "ఎఫ్రాయిమీయులు వ్యభిచార క్రియలు అభ్యాసం చేసెదరు" అని "ఇశ్రాయేలు వారు మోసక్రియలతో నన్ను ఆవరించి యున్నారు" అని హోషేయ గ్రంథంలో చదువుతాం. వాళ్ళ క్రియలకి భక్తికి ఎక్కడా పొంతన లేదు. పాపపు ఉనికిని గుర్తించాలి. క్రియలను సరిచేసుకోవాలి. లవొదికయ సంఘం చల్లగానైన లేదు, వెచ్చగానైన లేదు. అంటే మారు మనస్సు పొందలేదా? అంటే, పొందక పోవడ మేమిటి, పొందింది. వెచ్చగా అంటే ఉజ్జీవంగా ఉందా? అంటే లేదు. అటు రక్షింపబడ్డానని మాటల్లో చెప్పుకుంటూ, ఇటు ఉజ్జీవం లేకుండా ఉంది. పరిశుద్ధాత్మ దేవుని యెడల, విధేయత లేదు. మనస్సు మసక బారిపోయింది. దుష్కార్యాల ప్రేరణకు తావిస్తుంది. అస్తవ్యస్త పరిస్థితి దాపురించింది. అంతా గందరగోళం, ఆత్మీయ ఆశల్ని అణిచివేస్తుంది. ఆత్మానుసార మైన మనస్సు లేదు. వెచ్చదనం పొందాలన్న ఆశలేదు. చల్లగా ఉందంటే అదికాదు. ఎటోకటు ఉంటే మేలు అని ఉంది. వెచ్చగా అంటే రక్షించబడి ఉజ్జీవంగా ఉండటం మంచిదే. కాని చల్లగా ఉండిన మేలు అని ఉంది. చల్లగా ఉంటే ఏం మేలు? చల్లగా ఉంటే రెండు మేలులున్నాయి.

మొదటిది: చల్లగా ఉన్నవాడు వాక్యం విని ఎప్పుడో ఒకప్పుడు వెచ్చగా అయ్యే అవకాశం ఉంది. ఈ వేళ కాకపోతే ఎల్లుండైనా రక్షించబడతాడు అనే ఆశ ఉంది. There is Hope. Gospel is the last Hope. రెండవ మంచి, వాడు చల్లగా ఉన్నాడు గనుక దేవుని నామానికి వాణ్ణిబట్టి దూషణ కలగదు. వాడు తాగి తందానాలాడినా, సినిమాకి వెళ్ళినా, ఏం చేసినా వాడు చల్లగా ఉన్నాడు (రక్షింపబడలేదు) గనుక ఎవ్వరూ పట్టించుకోరు. వాణ్ణిబట్టి దేవుణ్ణి ఎవరూ తిట్టకపోవచ్చు. కావున లవొదికయ సంఘంతో ప్రభువు గట్టిగా మాట్లాడేదేమంటే, నీ క్రియలు నీ ప్రవర్తన జాగ్రత్తగా చూసుకో. నీ మనస్సు మార్చుకో. వెచ్చగా ఉండు. వెచ్చగా ఉన్నవాడు ఎప్పుడూ ఎవరో ఒకర్ని వెలిగిస్తాడు. ప్రభువును సేవించటమే వెచ్చదనమని అనిపించుకుంటుంది.

"నీవు వెచ్చగానైనను చల్లగానైనను ఉండగ నులివెచ్చగా ఉన్నావు గనుక నేను నిన్ను నా నోటనుండి ఉమ్మివేయ నుద్దేశించుచున్నాను" (16వ). నులివెచ్చని సంఘం. నిర్లక్ష్యంగా ఉండి గౌరవంగా, మర్యాదగా జీవిస్తున్నట్లు కనిపిస్తుంది గాని, దేవునివాక్యం కొరకైన ఆకలి లేని సంఘం. సమస్యంతా నులివెచ్చని విశ్వాసుల సంఘాలతోనే

వచ్చింది. "నులివెచ్చన" అనే మాట బైబిల్‌లో మరెక్కడా కనిపించదు. ఈ ఒక్కచోట తప్ప. చల్లగా లేదు ఇటు వెచ్చగా లేదు. మధ్యస్తంగా ఉంది లవొదికయ సంఘం పైకి తీవ్రత ఉన్నట్లే కనిపిస్తారు కానీ అంతరంగంలో ప్రభువును వ్యతిరేకిస్తున్నారు. ఇది మహా ఘోరమైన పరిస్థితి. వారు శక్తిని కోల్పోయారు. ఆత్మీయ క్షీణత వచ్చేసింది. హృదయంలో నులివెచ్చనితనం, మోసం, అబద్ధం, నైతిక పతనానికి నాంధి. వెచ్చదనాన్ని కోల్పోయిన వారు సైతం లవొదికయ సంఘం వారిలో సేవను చక్కగా కొనసాగిస్తు న్నట్టు పైకి కనిపించవచ్చు. వెచ్చదనాన్ని కోల్పోయి యాంత్రికంగా కొనసాగడమెంత దురదృష్టకరమో! దేవుడు లవొదికయ సంఘం ఉష్ణోగ్రతను కొలిచాడు. అటు చల్లగా లేదు. ఇటు వెచ్చగా లేదు. నులివెచ్చని కాఫీగాని, టీ నీళ్ళు గాని ఎవరూ ఇష్టపడరు. సైన్సు ప్రకారం నులివెచ్చని నీళ్ళలో సూక్షజీవులు ఎక్కువగా ఉంటాయి. అవి బాగా సలసల మరిగినపుడే ఆ సూక్ష్మజీవిలు నశిస్తాయి. నులి వెచ్చని నీళ్ళు వాంతిని కలుగచేస్తాయి. ఇష్టపూర్వకంగా వెచ్చదనాన్ని కోల్పోవడం వల్ల దేవుని సన్నిధికి దూరమౌతాము. దైవసన్నిధి మన వద్ద నుంచి తొలగించబడినప్పుడు శక్తియుక్తుల మీద ఆధారపడతాం. చివరికి పనిచేసి చేసి సమస్యల నెదుర్కొన లేక ముందుకు సాగలేక చతికిల పడతాం. కావున నులి వెచ్చనితనాన్ని వదలి ముందుకు రావాలి. అగ్ని రాజ బెట్టుకునే వాళ్ళుగా, అగ్ని కొరవుల్ని మన చుట్టూ ఉంచుకునే వాళ్ళంగా ఉందాం. లేకపోతే "నా నోటనుండి ఉమ్మి వేయనుద్దేశించుచున్నాను" అని అంటున్నాడు ప్రభువు. ఎంతసిగ్గు? ఉమ్మివేయించుకునేంత దౌర్భాగ్యస్థితికి వచ్చేసింది లవొదికయ. "ఆత్మీయ దుర్భలత పరిచర్యకెంతో ఆటంకం. నిష్ప్రయోజనమైన క్రియలవల్ల శక్తిహీనులం అవుతాం. మన పరిస్థితి ప్రభువుకు జాలి కలిగించదు సరికదా, ఉమ్మివేసేలా చేస్తుంది. మనం తినే భోజనంలో చేదుంటే, ఉమ్మివేయమా? మన జీవితంలో పాపపు చేదుంటే ప్రభువు కూడా ఉమ్మివేస్తాడు. యిదే మాట మనతో అనాల్సివచ్చే పరిస్థితుల్లో మనం ఉండకుందుముగాక! ప్రేమామయుడైన దేవుని పట్ల విశ్వాసాన్ని కోల్పోకుండా ఉంటే మంచిది.

"నీవు దౌర్భాగ్యుడవును, దిక్కుమాలిన వాడవు, దరిద్రుడ వును, గ్రుడ్డివాడవును, దిగంబరుడవునై యున్నావని యెరుగక – నేను ధనవంతుడను ధనవృద్ధి చేసియున్నాను, నాకేమియు కొదువలేదని చెప్పుకొనుచున్నావు" (17వ). లవొదికయ సంఘానికి బోలెడంత డబ్బుంది. కానీ ప్రభువు నీవు దౌర్భాగ్యుడవు అంటున్నాడు. అది డబ్బునుబట్టి గర్విస్తుంది. మేం ధనవంతులం, ధనవృద్ధి చేసికొని యున్నాము మాకేమి కొదువలేదు అని వీరి వాదన. లవొదికయ సంఘము పోకడ కడపటి బబులోను పట్టణములా వుంది. తాను చాలా ధనవంతురాలను అనుకుంటుంది (ప్రకటన 17:4, 18:3). లూకా సువార్తలో ఇద్దరు వ్యక్తులు తాము ధనవంతులం అనుకున్నారు. ఒకడు (లూకా 12:16) నా ప్రాణమా అనేక సంవత్సరములకు విస్తారమైన ఆస్తి నీకు సమకూర్చబడింది. సుఖించు, తినుము, త్రాగుము, సంతోషించుమని చెప్పుకుంటున్నాడు. యింకో ధనవంతుణ్ణి లూకా 16:19లో చూస్తాము. వారి ధనం వారికి సంతోషాన్నిస్తుందని వారు తలంచి యుండొచ్చు. అయితే వారి హృదయాలు విచారంగా ఉన్నాయి. వారికి కళాశాలలు, హైస్కూల్సు, ఆసుపత్రులు, బైబిలు స్కూల్సు, పెద్ద పెద్ద కెథడ్రల్స్, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రసంగికులు ఉన్నారు. **(సశేషం)**


**ఇంటర్నెట్‌లో 'పరిశుద్ధత' మాసపత్రిక కొరకు ఈ క్రింది వెబ్‌సైట్ సందర్శించండి**

Read Our Internet Edition @

**www.holinessmagazine.com**

# దేవుడు - సిరి

తెల్లవారినప్పుడు యాకోబు లేచి తాను తలగడగా చేసిన రాయిని తీసుకొని దానిని స్థంభముగా నిలిపి రాతి కొనమీద నూనె పోసెను. మరియు అతడు ఆ స్థలమునకు బేతేలు అను పేరు పెట్టెను. నేను తిరిగి నా తండ్రి ఇంటికి క్షేమముగా వచ్చునట్లు దేవుడు నాకు తోడై ఉండి నేను వెళ్ళుచున్న ఈ మార్గములో నన్ను కాపాడి ఆహారమును ధరించుకొనుటకు వస్త్రములును నాకు దయచేసిన యెడల యెహోవా నాకు దేవుడై యుండును. మరియు స్థంభముగా నేను నిలిపిన ఈ రాయి దేవుని మందిరమనబడును. మరియు నీవు నాకిచ్చు యావత్తులో పదియవవంతు నిశ్చయముగా నీకు చెల్లించెదనని మ్రొక్కుకొనెను.

యాకోబుకు 16 సంవత్సరములు వచ్చే వరకు తన ఒక్కగానయిన కుమారుడు ఇస్సాకు దగ్గర నివశించే అబ్రాహాముగారి గుడారములో జీవించాడు. యాకోబు సాధువై గుడారములో నివశించు చుండెను. యాకోబుకు తన విశ్వాస జీవితములో ఎదురైన అన్ని శోధనలను అబ్రాహాము వివరించి ఉన్నాడు. అమ్రాపేలు, అర్యోకు, కదొర్లాయెమెరు, తిదాలు అనే రాజులతో ఎలాగు యుద్ధము చేసినది వివరించెను (ఆది. 14:1). రాజులను సంహారము చేసి వస్తున్న అబ్రాహామును ఎవడు కలుసుకొని ఆశీర్వదించెనో, అన్నింటిలో దశమ భాగము ఎందుకిచ్చాడో యాకోబుకు వివరించి చెప్పలేదా? హెబ్రి 7:1.

ఇప్పుడు ఆ యాకోబు అన్న వలన అయిన భయంతో ఒంటరిగా దేవునికి ప్రార్ధనచేసేటప్పుడు (ఆది.32:10) నా చేతి కర్రతో మాత్రమే ఈ యొర్దాను దాటితిని. ఇప్పుడు నేను రెండు గుంపులైతిని అని ప్రార్ధన చేస్తున్నాడు. అలా యాకోబు తన తండ్రి దీవెనతో ఒంటరిగా నిద్రించినపుడు తనతాత విశ్వాస జీవితం గుర్తుకు వచ్చి ఉండాలి. తాత అబ్రాహాము జీవితమంతా యాకోబుకు తెలుసు.

అందుకని దేవునికి దశమభాగము ఇచ్చే విషయములో ఓ ఒడంబడిక చేసుకుంటున్నాడు. తన బ్రతుకు తెరువు తెల్లార్చవలసిన దేవుడు తనకు ఆహారం ఇచ్చే దేవునికి వస్త్రము ఇచ్చే దేవునికి తను పదవ భాగము ఇవ్వటమేమిటి? మనం ఎవరిదగ్గరయినా పనిచేస్తున్నప్పుడు ఆ పనికి తగిన ప్రతిఫలము కంటే ఎక్కువగా సొమ్ము మనకు ఆయన ప్రేమతో ఇస్తే ఆ ఇచ్చిన దానిలో పదవవంతు అతనికి చెల్లిస్తామా? ఒక వేళ చెల్లిస్తే అందరు నవ్వుకోరా? అయితే ఇక్కడ దేవుడు దశమభాగము, స్వేచ్ఛార్పణలు, కృతజ్ఞతార్పణలు కూడా మనలను చెల్లించమంటున్నాడు? నా మందిరంలో ఆహారముండునట్లు తీసుకొని రమ్మంటున్నాడు.

ఎలీషా శిష్యులు భోజనమునకు కూర్చుంటే - మన దగ్గర ఉన్న రొట్టెలు వీరికందరికి సరిపోవని చెప్పారు. అయితే జనులు తినగా మిగులుతుంది అన్నాడు. అలానే జరిగింది. అటువంటప్పుడు దేవుడు మనలను ఎందుకు ఇవ్వమంటున్నాడు? మన సంఘాన్ని ఆ సంఘములో బీదలను ప్రపంచమంతటా రోగులను అందరినీ పోషించ గల శక్తి గల దేవుడు మనలను ఎందుకు అడుగుతున్నాడు?

ఈ లోకములో మానవునికి ఇద్దరే యజమానులు. ఒకరు సృష్టికర్త అయిన దేవుడు, రెండవది సృష్టిలో ప్రతి దానిని కొనగల శక్తి గల డబ్బు. దశమభాగము దేవునిని మనిషిని బంధించే బంధం. దేవుని ఆజ్ఞ అయిన దేవునికివ్వ వలసిన దానిని యధార్ధముగా తీసి ఇచ్చే విశ్వాసి. ఎప్పుడు తనచేతిలో ఎంత సొమ్ము ఉన్నప్పటికి దేవుని శక్తి కలిగి మాత్రమే జీవిస్తాడు.

ఈ లోకములో మనం జీవించినంతకాలం ధనము దేవుని దగ్గర నుండి వస్తేనే మనకు శక్తినిస్తుంది. నీది లక్షరూపాయల జీతం అయినా దశమభాగము ఇవ్వకపోతే చిల్లి సంచి మాత్రమే. అబ్రాహాము, ఆయన మనుమడైన యాకోబు దశమభాగము దేవునికి ఇచ్చి రాజుల కంటే గొప్ప వారయ్యారు. ఒక్క రూపాయి అప్పులేని వానికంటే ధనవంతుడు ఈ లోకములో ఉండడు. దీని చేసి మీరు నన్ను శోధించిన నేను ఆకాశపు వాకిండ్లను విప్పి పట్టజాలనంత విస్తారముగా దీవెనలు క్రుమ్మరించెదను అని చెప్పిన దేవుడు అబద్ధము ఆడేవాడు కాదు.

# బైబిలు కథలు - యోసేపు

పిల్లలూ బాగున్నారా? స్కూల్స్ తెరిచారు కదా! ఇక నుండి మీకు క్లాసులు, హోంవర్క్, ఆటలు. మీరు చాలా బిజీ అవుతారు కదా! అయినప్పటికీ మనం దేవున్ని మరిచిపోకూడదు. ప్రతిరోజూ బైబిలు చదవటం, ప్రార్థన చేసుకోవడం మరిచిపోకూడదు. మరి మనం కథలోకి వెళ్దాము.

అప్పుడు యోసేపు తన అన్నలను గురుతు పట్టి తాను ఎవరో అన్నట్లు వారితో కఠినముగా మాట్లాడి 'మీరు ఎక్కడ నుండి వచ్చారు' అని అడుగుతాడు. 'మేము కనానం దేశము నుండి ఆహారము కొనడానికి వచ్చాము' అని చెప్తారు వారు. అయితే యోసేపు వారితో 'మీరు వేగుల వారు ఈ దేశము గుట్టు తెలుసుకోడానికి వచ్చారు' అని అన్నప్పుడు వారు 'లేదు ప్రభువా, నీ దాసులమైన మేము పన్నెండు మంది సహోదరులము, కనాను దేశములో ఉన్న ఒక్క మనుష్యుని కుమారులము, ఒకడు లేదు, ఆఖరివాడు మా తండ్రి దగ్గర ఉన్నాడు' అని చెప్తారు. అప్పుడు యోసేపు 'నేను చెప్పినది నిజమే, మీరు వేగుల వారే. మీ తమ్ముడు ఇక్కడకు వస్తేనే గాని మీరు ఇక్కడ నుండి వెళ్ళకూడదు. మీలో ఒకరు వెళ్ళి మీ తమ్ముని తీసుకొని రండి. అప్పుడు మీరు చెప్పేది నిజమని నమ్ముతాను. లేదంటే మీరు వేగుల వారు" అని చెప్పి వారిని మూడు రోజులు చెరసాలలో వేస్తాడు.

మూడవరోజు యోసేపు వారి దగ్గరకు వచ్చి 'నేను దేవునికి భయపడతాను. మీరు బ్రతకాలి కాబట్టి, మీరు ధాన్యము తీసుకొని వెళ్ళి మీ తమ్ముడిని నా దగ్గరకు తీసుకొని రండి. అప్పటి వరకు మీలో ఒకడు చెరసాలలో బంధింపబడవలెను" అని చెప్పి వారిలో షిమ్యోనుని బంధిస్తాడు. అప్పుడు వాళ్ళు 'మనం యోసేపు పట్ల చేసిన దానికి ఇప్పుడు శిక్ష పొందుచున్నాము. అతడు మనలను బతిమాలుకున్నప్పుడు మనం అతని వేదన చూచియు వినకపోతిమి. అందుకని ఇప్పుడు మనకు వేదన వచ్చినది' అని మాట్లాడుకుంటారు. ఆ మాటలు యోసేపు విని అవతలకు పోయి ఏడ్చి మరలా వస్తాడు. ద్విభాషి వాళ్ళ మధ్యలో ఉండటం వలన వారు మాట్లాకున్నవి యోసేపుకు అర్థమవుతాయని అనుకోలేదు వాళ్ళు. వారికి ధాన్యమిచ్చుటకు, ఎవరి సొమ్ము వారి గోనెలలో ఉంచుటకు, ప్రయాణము కోసం భోజన పదార్థాలు వారికిచ్చుటకు యోసేపు ఆజ్ఞాపించెను. అంతట వారు బయలుదేరి కనాను దేశమునకు వెళ్ళుచుండగా వారిలో ఒకడు తన పశువులకు మేత వేయుటకు తన గోనె విప్పగా దానిలో అతని సొమ్ము కనబడతాయి. అప్పుడు అతడు తన సహోదరులతో చెప్పినప్పుడు వారు ఆశ్చర్యపడి, ఇంటికి వెళ్ళిన తరువాత జరిగినదంతా తమ తండ్రియైన యాకోబుకు చెప్తారు. షిమ్యోను బంధింప బడినందుకు యాకోబు బాధపడి తన కుమారులపై కోప్పడతాడు.




కొంతకాలము తర్వాత వారు కొన్న ధాన్యము అయి పోతుంది. అప్పుడు యాకోబు తన కుమారులతో 'మీరు ఐగుప్తు దేశము వెళ్ళి ధాన్యము కొనండి, ఇంతకు ముందు మీ గోనెలలో ఉంచబడిన సొమ్ము కూడా తీసుకొని వెళ్ళి ఇవ్వండి' అని చెప్పినప్పుడు యూదా 'మీ తమ్ముడు మీతో

ఉంటేనే గాని మీరు నా ముఖము చూడకూడదని మాతో గట్టిగా చెప్పాడు, కాబట్టి బెన్యామీనును మాతో పంపిస్తేనే మేము ధాన్యము కొనడానికి వెళ్తాము, లేదంటే వెళ్ళము' అని చెప్తాడు. అప్పుడు యాకోబు 'మాకు ఇంకో సహోద రుడు ఉన్నాడని ఎందుకు చెప్పారు? మీ తమ్ముని తీసికొని లేచి వెళ్ళండి. సర్వశక్తుడైన దేవుడు అతని యెదుట మిమ్మును కరుణించును గాక. నేను పుత్రహీనుడవ్వాలని ఉంటే పుత్రహీనుడనవుతాను' అని చెప్పి వారిని పంపిస్తాడు.

వారు తమ తమ్ముడైన బెన్యామీనును తీసుకొని ఐగుప్తు దేశము వెళ్ళి యోసేపు ముందు నిలబడతారు. యోసేపు బెన్యామీనును చూచి తన గృహనిర్వాహకునితో 'వీరిని తీసుకుని ఇంటికి పోయి ఒక వేటను సిద్ధము చేయుము, మధ్యాహ్నం వీరితో కలిసి భోజనము చేస్తాను' అని చెప్తాడు. వారు యోసేపు ఇంటికి తీసుకురాబడతారు. తరువాత బంధింపబడియున్న షిమ్యోనును తీసుకుని వస్తారు.

మధ్యాహ్నం యోసేపు ఇంటికి వచ్చినప్పుడు వారు తమ తండ్రి పంపించిన కానుకను యోసేపుకు ఇచ్చి సాష్టాంగ నమస్కారము చేస్తారు. యోసేపు బెన్యామీనును చూచి 'ఇతడేనా మీరు చెప్పిన మీ తమ్ముడు' అన్నప్పుడు తన తమ్ముడైన బెన్యామీను మీద ప్రేమ పొర్లుకొని వచ్చి నందున లోపలికి వెళ్ళి ఏడ్చి, ముఖము కడుగుకొని వచ్చి భోజనమునకు కూర్చుంటారు. జ్యేష్ఠుడు మొదలుకొని కనిష్ఠుని వరకు తమ యీడు చొప్పున కూర్చోవడం చూచి వారు ఆశ్చర్యపోతారు. యోసేపు వారికి వంతుల చొప్పున పంపించెను. బెన్యామీను వంతు అందరికంటే ఐదంతలు గొప్పది. తర్వాత వారికి ధాన్యము కొలిపించి, ఎవరి సొమ్ము వారి గోనెలలోనే పెట్టి, బెన్యామీను గోనెలో తన వెండి గిన్నె పెట్టమని గృహనిర్వాహకునితో చెప్తాడు. యోసేపు చెప్పినట్లే బెన్యామీను గోనెలో యోసేపు యొక్క వెండిగిన్నెను పెడతాడు. తెల్లవారినప్పుడు వారు బయలుదేరి కనాను దేశములోని తమ ఇంటికి బయలుదేరతారు. వారు మార్గ మధ్యములో ఉన్నప్పుడు యోసేపు గృహనిర్వాహకుడు వారిని కలుసుకుంటాడు.

పిల్లలూ, మిగతా కథ వచ్చే నెలలో తెలుసుకుందాము.

## -: పాఠకులకు గమనిక :-

**ఫేస్‌బుక్, ఆన్‌లైన్ తెలుగుబైబిల్ వెబ్‌సైట్, బైబిల్ క్విజ్ ద్వారా ఒక సంవత్సరం పాటు ఉచితంగా పత్రిక పొందుతున్న పాఠకులకు సంవత్సరం ముగిసిన వెంటనే వారికి పత్రిక నిలిపివేయడం జరుగుతుంది. కాబట్టి ముందుగానే సంవత్సర చందా రూ.200/- కట్టి రెన్యువల్ చేసుకోవడం ద్వారా 2 సంవత్సరాలు పత్రిక పంపబడుతుంది. పాఠకులు సహృదయంతో అర్థం చేసుకొని వెంటనే సంవత్సర చందా పంపగలరు -ఎడిటర్**

### చందాదారులకు జన్మదిన ప్రకటనలు ఉచితం

మీ లేదా మీ కుటుంబ సభ్యుల యొక్క 5వ తేదీ తర్వాత తేదీలలోని సందర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే ఫుల్ ఫోటోని **Whatsapp** ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్ట్‌లో పంపకూడదు.

## సాక్ష్యము

# నిజమైన సాక్ష్యము ఆత్మలను రక్షిస్తుంది

నా సాక్ష్యము తప్పక ఆత్మలను రక్షిస్తుంది. ఎందుకంటే ఇది నిజమైన సాక్ష్యం కాబట్టి. వాక్యం పట్టుకొని నిలబడి నప్పుడు మరణము నుండి జీవములోనికి ఎలా చూచానో అనుభవ పూర్వకంగా తెలుసుకున్నాను.

ఒకరోజు ఉదయం ఏడున్నర గంటలకు నాకు దయాబె టిస్ ఉన్నందువలన గుండెనొప్పి అనిపించేది. ఎప్పుడైనా అలా అనిపించినపుడు డాక్టర్ ఒక మాత్రను సగం వేసుకోమని సలహా ఇచ్చారు. ఆ దినం కొంచెం ఎక్కువగా ఉందని ఎవ్వరికీ చెప్పకుండా మాత్రను మొత్తం వేసుకున్నాను. వేసుకున్న రెండు నిమిషాలకె తల తిరుగుతూ, శరీరమంతా తేలిపోతున్నట్లు అనిపించింది. కొంచెంసేపు సోఫాలో పందు కొని తర్వాత నెమ్మదిగా బెడ్‌రూంలోకి వెళ్ళి పడకకుర్చీలో పండుకున్నాను. మా పాప డా.సౌమ్యరోజ్ హాస్పిటల్‌కు టైం అయిందని రెడీ అవుతూ టిఫిన్ తినిపించమ్మా! టైం అయి పోతుంది అని ఆ హడావిడిలో నేను డల్‌గా ఉన్న సంగతి గమనించలేదు. టైం అయిపోతుందని టిఫిన్ పెట్టడానికి మెల్లగా లేచి కిచెన్‌లోకి వెళ్ళి ప్లేట్‌లో ఇడ్లీలు, చట్నీ వేశాను. అంతే నాకు ఏమి అయిందో తెలియదు. రెండు నిమిషాల తర్వాత చూస్తే నేను క్రిందపడిపోయి ఉన్నాను. ఇడ్లీలు, చట్నీ అంతా చెల్లాచెదురుగా పడిఉన్నాయి. నేను పడిపోయి ఉన్న భూమి గిర్రున తిరుగుతుంది, స్పృహ కోల్పోతున్నాను. వెంటనే ఆదివారపు వాక్యాన్ని గుర్తుచేసుకున్నాను. సామెతలు 25:19 అవిశ్వాసపు వ్యక్తి ఏదైనా ఒక సమస్యలో ఉన్నప్పుడు కలిగి ఉండే నమ్మ కాన్ని గురించి చెప్పారు. అయితే సామెతలు 11:1లో న్యాయ బుద్ధి కలిగి వారిని నడిపిస్తాడు. నీతిగా ఉంటే ఇబ్బందులలో ఎలా నడిపింపు వస్తుందో తర్వాత కీర్తనలు 91:15లో ఆశీర్వాదాలు ఎలా వస్తాయో చెప్పారు. ఆరోజు సామెతలు 24:10 నీ ఆపదలో నీవు బలహీనంగా ఉన్నప్పుడు నీ బలం చాలా చిన్నదిగా ఉంటుంది అని యేసుక్రీస్తు మాట్లాడారు. కాబట్టి యథార్థంగా ఉండి బలహీనపడకుండా బలాన్ని పెంచుకోవాలని అనుకున్నాను. వెంటనే శక్తి తెచ్చుకొని పాపా! అని గట్టిగా అరిచాను. పాప వచ్చి క్రిందపడి ఉన్న నన్ను లేపాలని చూచింది. నేను బాబుని పిలువు అని చెప్పాను. వెంటనే బాబును పిలిచింది. బాబు వచ్చినపుడు స్పృహ కోల్పోతూనే నాలోపల ఏమి జరుగుతుందో చెప్తున్నాను. శరీరమంతా చెమటలు పట్టాయి. వాంతి అయ్యేలాగుంది. గాల్లో తేలిపోతున్నట్లు ఉంది అని చెప్పాను. బాగా చెమటలు పట్టినందుల్ల గుండెనొప్పి అయుంటుందని మాకు దగ్గర్లో ఉన్న డా.రమేష్ హాస్పిటల్‌కు తీసుకొని వెళ్ళటానికి ప్రిపేర్ అవుతుండగా యేసుప్రభువు ఒక ఆలోచన బాబుకు ఇచ్చారు. "అయినా ఒకసారి బి.పి. చూడు సౌమ్య! అన్నాడు. వెంటనే బి.పి. చూస్తే నార్మల్ 120/80 ఉండాల్సింది ఒకే ఒక్క రీడింగ్ 50 ఉంది. అంటె సడన్‌గా బి.పి. బాగా పడిపోయింది. బాబు వెంటనే సాల్ట్ వాటర్ కలిపి అమ్మా! నీకు బి.పి. తగ్గింది. సాల్ట్ వాటర్ కొంచెం తాగు అని చెప్పి అరగ్లాసు నా నోట్లో పోశాడు. అయిదు నిమిషాల తర్వాత బి.పి. చూస్తే 70కి వచ్చింది. మళ్ళీ కొంచెం సాల్ట్ వాటర్ త్రాగించి బి.పి.చూస్తే 80కి పెరిగింది. 80కి వచ్చాక నాకు తలతిరగటం, వాంతి వస్తున్నట్లనిపించడం అంతా తగ్గింది. పది నిమిషాల తర్వాత రూంలో బెడ్ మీద పడుకున్నాను.

ఇలా నేను అధైర్యపడకుండా స్పృహ కోల్పోతున్నప్పుడు కూడా నాలో ఏమి జరుగుతుందో చెప్తున్నందువల్ల ప్రభువు బి.పి.చూడు అనే ఆలోచన ఇచ్చినందువల్ల దీర్ఘాయుష్షు తెచ్చుకున్నాను. తర్వాత అనుకున్నాను – ఇప్పటివరకు బాగానే ఉన్నారు, సడన్‌గా చనిపోయారు అని, లేక హాస్పిటల్‌కు తీసుకు వెళ్తుండగా దారిలోనే చనిపోయారు అని చెప్తుంటారు. నేను కూడ వాక్యాన్ని మననం చేసుకోకుండా ప్రభువు నా బాబుకు ఆలోచన ఇవ్వకుండా ఉండి ఉంటే నన్ను హాస్పి టల్‌కు తీసుకువెళ్ళాలని అనుకొని ఆటో తీసుకొని వచ్చి హాస్పిటల్‌కు వెళ్ళి వాళ్ళు అటెండ్ అయ్యేలోగా ఖచ్చితంగా మరణించి ఉండేదాన్ని. మీ పిల్లలు డాక్టర్స్ కాబట్టి ట్రీట్‌మెంట్ ఇచ్చారని మీరు అనవచ్చు. అయితే ప్రభువు యొక్క కృప వారిని నడిపించింది. నన్ను నడిపించేది మనుష్యులు కాదు.

నా సత్యము, నీతి అంటే ఈ మాటకు యేసుక్రీస్తును పట్టుకొని బలహీనపడకుండా బలాన్ని తెచ్చుకున్నప్పుడు ఆ వాక్యం నన్ను నడిపించింది. ఆ తర్వాత పన్నెండు వరకు పడుకున్నాను.

పన్నెండు గంటలకు సడన్‌గా మెలకువ వచ్చింది. ఆ రోజు శుక్రవారం కాబట్టి మా చర్చిలో సాయంత్రం అయిదు న్నర నుండి ఎనిమిదిన్నర గంటల వరకు ఉపవాస ప్రార్ధన ఉంటుంది. నా మెదడు చెప్తుంది – ఈ రోజు నీకు బాగాలేదు కాబట్టి నీవు ఈ రోజు వెళ్ళలేవు అని. వెంటనే నేను లేచి ఖచ్చితంగా చర్చ్‌కు వెళ్తాను. ఒకవేళ ఏదైనా అయితే చర్చ్‌లోనే ఉంటాను కాబట్టి కాపరి ప్రార్ధన చేసి విడుదల ఇస్తారు అని అనుకొని రెండు బక్కెట్లు బట్టలు, దుప్పట్లు ఉతకాలని నానబెట్టి ఉంచాను. కాబట్టి ఉతకాలని వెళ్తుంటే బాబు అన్నాడు నీకు ఇంకా బి.పి. కంట్రోల్ కాలేదమ్మా కొద్దిసేపు పడుకో అని. లేదు బాబు! నాకు బాగానే ఉందని చెప్పి బియ్యం కడిగి కుక్కర్‌లో పెట్టి హోటల్ నుండి కూరలు తెమ్మని బాబుకు చెప్పి వాషింగ్‌మెషిన్ లో బట్టలు వేసి జాడించి ఆరేసేటప్పటికి మధ్యాహ్నం ఒకటిన్నర అయింది. స్నానం చేసి మధ్యాహ్నం భోంచేసి మళ్ళీ కొంచెం ఉప్పునీళ్ళు త్రాగి రెండు నుండి నాలుగు గంటల వరకు పడుకున్నాను. నాలుగు గంటలకు లేచినపుడు బాబు బి.పి. చూస్తే 120/80 నార్మల్‌కు వచ్చింది. వెంటనే సిద్ధపడి చర్చ్‌లో ప్రార్ధనకు వెళ్ళాను.

ఇలా భయం, ఆదుర్దా, బెంగ లేకుండా వాక్యం పట్టుకొని ఉంటే జీవితం సమాధానంగా ఉంటుంది. ఒకవేళ నేను ఈ సాతాను ప్రభావానికి లోనై మరణించి ఉంటే వాడి చెయ్యి పట్టుకొని వాడు ఎక్కడఉంటాడో అక్కడికి వెళ్ళి ఉండేదాన్ని. ఒకవేళ స్వస్థత కలిగి ఉంటే అది భయంతో కూడినది కనుక సాతాను వలన కలిగిన స్వస్థత అయి ఉండేది. నేను దేవుని వాక్యంతో స్వస్థత తెచ్చుకొని నమ్మకంతో పనిచేసి స్వస్థత తెచ్చుకున్నాను. కాబట్టి భయానికి అవకాశమివ్వకుండా త్వరగా కోలుకున్నాను. హఠాత్పరిణామాల్లో సాతాను ప్రభావానికి లోనుకాకుండా యేసుక్రీస్తు నామంలో వాక్యంలో నిలచి యుంటే ఎలా స్వస్థత తెచ్చుకోవాలో నేర్పించిన మా సంఘకాపరి గారికి మా కుటుంబం ఎప్పుడు కృతజ్ఞత కలిగి ఉంటుంది. సంఘకాపరులారా! మీ గొఱ్ఱెలను ఎలా నడిపిస్తు న్నారు? ఏదైనా ఇబ్బందులలో ఉన్నవారికి ఖచ్చితంగా భయం, చింత, విచారం ఉంటాయి. వారిని వాక్యముతో బలపరచి, వాక్యంతో ఉండేటట్లు నడిపిస్తు న్నారా? భయంతో ప్రార్థించి నాయనా కాపాడండి, స్వస్థపరచండి అని వాక్యం లేకపోతే దేవుడు మన ప్రార్ధనలు వినడు. సాతాను మనకు స్వస్థత ఇస్తున్నాడా? ఆలోచించండి. నేనైతే ఖచ్చితంగా వాక్యం ద్వారా బలహీనపడకుండా సత్యంతో నడిపింపు తెచ్చుకొని యేసుక్రీస్తు ద్వారా విడుదల పొందాను. కీర్తనలు 91:15లో ఆశీర్వాదాలు 1. జవాబు 2. దేవుడు శ్రమలో మనకు తోడైయుండును. 3. రక్షణ4. గొప్ప చేయుట5. దీర్ఘాయువు చేత తృప్తిపరచుట 6. రక్షణ చూపించుట – ఇవన్నీ మనకే.

ఇంకొక్క మాట దేవుని వాక్యాన్ని పట్టుకొని నడిస్తే ఈ భూమిపై వందశాతం ఆశీర్వాదాలు మరియు నిత్యజీవము. సాతాను చెయ్యి పట్టుకొని నడిస్తే వందశాతం ఆశీర్వాదాలు మరియు నరకము. ఏది కావాలో మీరు నిర్ణయించుకోండి. మనము ఆయనతో కలసి పరలోకములో ఉండాలని మన ప్రభువైన యేసు కోరుకుంటున్నారు.

---

**10వ పేజీ తరువాయి....**

కొలది చేసిన ఈ మంచి కార్యాన్ని ప్రభువు ఎంతో మెచ్చుకున్నాడు. ప్రభువుకి కృతజ్ఞత చూపించడం చాలా ప్రాముఖ్యమైనది గనుక అంత విలువైనది అయినా మార్త ఇప్పుడు ఆమెను ఏమీ అనలేదు. ఆమె కూడా ఆ మంచి కార్యం చేయడానికి అంగీకరించి ఆయనకు ఉపచారం చేసింది.

మార్త ఎప్పుడూ పనుల తొందరలలోనే ఉన్నా ప్రభువు కొరకే కష్టపడి ఆయనకు మంచి విందులు చేయాలనే ఆరాటంతోనే ఆయన కొరకే కష్టపడింది. ప్రభు పాద సన్నిధిలో ఆధ్యాత్మిక సత్యాలు నేర్చుకోవడమే మరీ ప్రాముఖ్యమనీ, ఉత్తమమైన మార్గమనీ మార్తకు చెప్పిన మాట లలో బోధపడ్తుంది. ఆయనే పునరుత్థానము, జీవమై ఆయన యందు విశ్వాసం ఉంచినవాడు చనిపోరని, చనిపోయినా బ్రతుకునని కూడా మార్తకు చెప్పిన మాటల ద్వారానే నేర్చుకోగలుగుతున్నాము. ఆయన నిత్యజీవము గలవాడు. **నిత్యజీవము పొందుటకు ఆయన యందు విశ్వాసంతో ఉండునట్లు ప్రయత్నించుదముగాక!**

సాక్ష్యము

# ధన్యురాలు...

ఆమె తన తల్లికి ఒకతే కుమార్తె
కన్నతల్లికి ముద్దు బిడ్డ
స్త్రీలు దాని చూచి ధన్యురాలందురు.
రాణులును ఉపపత్నులును దాని పొగడుదురు
సంధ్యారాగము చూపట్టుచు
చంద్రబింబమంత అందముగలదై
సూర్యుని అంత స్వచ్ఛమును కళలును గలదై
వ్యూహిత సైన్య సమభీకర రూపిణియునగు
ఈమె ఎవరు? (పరమగీతము 6:9,10)

పాస్టరు కూచిపూడి సామ్యేలు, జనాన పంతులమ్మ కొడవటికంటి ఐడమ్మగారల ఏకైక కుమార్తె, జగద్విదిత కవి కూచిపూడి రాజరత్నంగారి ఏకైక సోదరి శ్రీమతి హన్నామ్మ.

గుంటూరు జిల్లా రేపల్లెలో 1915 సెప్టెంబరు 14వ తారీకున జన్మించినది. ఆమె తర్వాత సమాధానరావు, సాధుసుందరరావు, లూథర్‌శాస్త్రి జన్మించారు. రేపల్లె అయోవా హైస్కూల్లో చదువు ముగించిన తర్వాత 1931 నుండి 1933 వరకు గుంటూరు స్టాల్ ట్రైనింగ్ స్కూల్లో టీచర్ ట్రైనింగ్ పూర్తి చేసింది. 1934వ సంవత్సరము జూన్ నెల 27వ తారీకున తన మేనమామ కొడవటికంటి జోసఫ్, అక్కమ్మగార్ల కనిష్ఠ కుమారుడు కృపాదానంగారితో వివాహం జరిగింది.

వెంటనే తెలంగాణాలోని పెద్దపల్లిలో సేవచేస్తున్న భర్తతో కాపురం ప్రారంభించింది. 1936 మే నెల 4వ తేదీన పెద్దకుమార్తె రవరత్నకుమారి జన్మించింది. భువనగిరిలో ఆమెకు కవలపిల్లలు మార్త, మరియలు జన్మించారు. 1940లో ఒంగోలులోని క్లొపేటలో స్వగృహమునందు ఆగష్టు 17న పెద్దకుమారుడు సామ్యేలు రాజేంద్ర జన్మించాడు. అత్తమామలు స్థాపించిన ఎయిడెడ్ స్కూలో టీచరుగా పనిచేస్తుండేది. భర్త కృపాదానం రెండవ ప్రపంచ యుద్ధంలో పనిచేయుటకు బొంబాయి దగ్గర దేవలాలిలో చేరుటకు సిద్ధపడుచుండగా 1942 ఏప్రిల్ 18న రెండవ కుమారుడు జోసఫ్ జన్మించాడు. తర్వాత కొన్ని నెలలలోనే అయిదుగురు బిడ్డలతో బొంబాయి వెళ్ళింది.

యుద్ధం జరిగే రోజుల్లో దేవలాలిలో 1943లో కవల పిల్లల్లో ఒకరైన మరియ చనిపోయింది. 1944 మేనెల 2వ తేదీన నాల్గవ కుమార్తె దెబోరా దీనమతి రాణి, 1946లో సెప్టెంబరు 4వ తేదీన మూడవ కుమారుడు విజయచంద్ర జన్మించారు. యుద్ధం ముగిసిన తర్వాత ఒంగోలు వచ్చి మరలా స్కూలు టీచరుగా పనిచేసింది. భర్త సామర్లకోటలో పని చేస్తున్నందున 1947లో సామర్లకోటలో, 1948లో తుని దగ్గర భీమవరపుకోటలో టీచరుగా పనిచేసింది.

1947 మే నెల 26న ఐదవ కుమార్తె అరుణమ్మ, 1949 జూన్ 6న నాల్గవ కుమారుడు కృపకుమార్ సామర్లకోటలో జన్మించారు. అదే సమయంలో 13 సంవత్సరాల వయసున్న పెద్దకుమార్తె రక్షణానుభవములోనికి వచ్చి కుటుంబమంతటినీ ప్రార్ధనలోనికి నడిపిస్తూ తల్లికి చేదోడుగా వుండేది.

1949 గుంటూరు జిల్లా తెనాలి దగ్గర పినపాడులో రోమన్ కేథలిక్ చర్చీ స్కూల్లో టీచరుగా పనిచేసింది. ఈ విధంగా భర్త ఉద్యోగరీత్యా, అధిక సంతానమైనప్పటికీ అనేక గ్రామాలు తిరుగుతూ స్థిరమైన నివాసము లేకుండా, ఏనాడు కూడ భర్త యెడల అసహనం ప్రదర్శించకుండా, భర్తకు సాటియైన సహాయినిగా ఉంటూ ప్రతి శుక్రవారం పగలంతా ఎనిమిది మంది బిడ్డలతో కూర్చుని ప్రార్ధనతో పాటలతో గడిపేది. ఆమె ఏ వూరిలో ఉంటే అక్కడ స్త్రీలను కలుపుకొని స్త్రీల కూడికను వారం వారం నడిపించేది. బియ్యం ఏరిన తర్వాత ప్రార్ధన చేసి గుప్పెడు బియ్యం తీసి ఒక డబ్బాలో పోసి ఆదివారం ఆరాధనలో ఇచ్చేది.

1950లో భార్యభర్తలిద్దరూ విజయవాడ, గుణదలలోని మెట్రోపాలిటన్ మిషన్‌లో చేరారు. వారు నూజివీడు దగ్గర మర్సపూడిలో టీచరుగా పంపించారు. 1951 నవంబర్ 29న ఆరవ కుమార్తె రూతు ఇవాంజలిన్ జన్మించింది. 1953లో రావిచర్ల గ్రామం ట్రాన్స్‌ఫర్ అయింది. అదే సంవత్సరం అదే గ్రామంలో సెప్టెంబరు 11న ఐదవ కుమారుడు జోనాతాన్ జన్మించాడు. సర్వసమృద్ధియైన కుటుంబ జీవితం జీవిస్తున్న కుటుంబాన్ని దైవప్రేరేపితుడైన భర్త నెల్లూరుజిల్లా రామాయపట్నంలో సెమినెరీ చదుటానికి ప్రయాణమైనప్పుడు మూడు రోజుల పసికందుతో దాదాపు 200 కిలోమీటర్లు

బస్సులోను, రైలులోను, జట్కాబండిలోను ప్రయాణం చేసింది.

1953 నుండి రామాయపట్నంలో వేదాంత విద్యనభ్యసించింది. 1955లో ఒంగోలులోని స్వగృహమునకు కుటుంబ సమేతంగా వచ్చారు. భర్త మద్రాసులో బెస్ట్ అండ్ కంపెనీలో మంచి జీతం, కంపెనీ కారుతో పనిచేయడం ప్రారంభించారు. ఆమె గవర్నమెంటు స్కూలులో పనిచేస్తున్నప్పటికీ తన పెనిమిటితో కలసి సేవ చేయాలనే కోరిక కలిగియుండేది. కాని బాప్టిస్టు సంఘములో వున్న సమస్యల వలన కుదరలేదు. 1955 మే 3వ తేదీన ఆరవ కుమార్తె సువర్ణరత్నకుమారి జన్మించింది. 1958 ప్రారంభంలో తన భర్త సేవ కొరకైన దేవుని స్వరమును విని విధేయుడై తన ఉద్యోగానికి రాజీనామా చేసినప్పుడు ఆమె కూడా తన ఉద్యోగానికి రాజీనామా చేసి భర్తతో కలసి ఒంగోలుల్లోనూ, చుట్టుప్రక్కల గ్రామాలలోనూ అన్యజనుల మధ్య దేవుని సేవ ప్రారంభించారు.

ఉద్యోగం వదలి సేవ చేస్తున్నందున నాటి మిషనెరీల వ్యతిరేకతను ఎదుర్కోవలసి వచ్చింది. పదకొండుమంది పిల్లలతో కఠిన ఆకలిదప్పులతో, అవమానములతో, హేళనలతో కుటుంబాన్ని నడిపిస్తూ సేవలో భర్తను ప్రోత్సహించేది. ఆమె దివారాత్రములు సేవచేసి అన్యజనులలో నుండి పది మందిని వారి కుటుంబాలతో పాటు రక్షణలోనికి తెచ్చింది. 1960లో జనవరి 30వ తేదీన తన ఆఖరి కుమారుడు జాన్‌మార్క్‌కు జన్మనిచ్చింది. 1965లో అనాధ శరణాలయ స్థాపన జరిగిన నాటనుండి అందున్న 300 మంది పిల్లల యొక్క ఆత్మీయ జీవితము కొరకు దినమెల్ల వారితో సంభాషిస్తూ గడిపేది. ఆమె ద్వారా రక్షింపబడిన వారు అనేకమంది దేవుని సేవకులయ్యారు. 1969లో ఆమె తన భర్తతో కలసి సేవ నిమిత్తం అమెరికా దేశమును సందర్శించారు. ధన సమృద్ధి వలన విశ్వాస భ్రష్టత్వమునకు గురైన తన బిడ్డల కొరకు దివారాత్రములు ప్రార్థించి వారిని ప్రభువునందు సంపాదించుకుంది. ఆమె జీవితములో ఎవరితోనైనా తగవులాడుటగాని, వాదించుటగాని ఒక్కసారి కూడ జరగలేదు. అన్యాయము జరిగినప్పుడు సిలువను మోయకుండా ఎవరూ యేసును వెంబడించలేరు అని చెప్పేది.

1972లో గొంతులో థైరాయిడ్ గ్రంథి వలన ప్రతి సంవత్సరం మద్రాసు అడయారు హాస్పిటల్‌కి చికిత్స నిమిత్తం భర్తతో వెళ్లేది. 1981లో అది క్యాన్సర్‌గా మారింది. అయినప్పటికీ ఆ బాధతోనే అనేక ప్రదేశాలు సేవార్థం వెళ్ళేది. బిడ్డలు భర్త ఎప్పుడైనా దారి తప్పిన సంధర్భాల్లో ఆమె దేవుని పాదాలను వదలకుండా పట్టుకొని ప్రార్థించేది. 1982 జనవరి 22 సాయంత్రం 4-00 గంటలకు ఆమె ప్రభువును చేరింది. తన చిన్నతనం నుండి ప్రభువు స్తుతిస్తూ ఎన్నో పాటలు వ్రాసి తన బిడ్డలకు నేర్పింది. కాని ఆమె సేవలోనికి వచ్చిన తర్వాత ఆమె వ్రాసిన కొన్ని పాటలు మాత్రం నేడు అందు బాటులో ఉన్నాయి. ఆమె ద్వారా యేసుని రెక్కల క్రిందికి వచ్చిన అన్యుల కుటుంబాలలోని సభ్యులు, వారి సంతానము, ఆ సంతానము వారి సంతానము కూడ ఆమె పేరు పెట్టుకొని సేవ కొనసాగించడం గమనార్హం.

అన్ని పరిస్థితులలోను ఆమె ఎంత భక్తిగా ఉండేదో, దేవుని సహవాసం కాపాడుకొనే విషయాల్లో అంత భయము కనపరచేది. ఎర్రని ఎండలో రెండు మూడు రోజులు సరైన ఆహారం లేకుండా ఆమె నడచి దర్శించి చేసిన సేవ అంతా ఫలించి నేడు దేవునికి ఆత్మీయ ఫలములను అందిస్తున్నాయి.

ఆమె తన వివాహమైన క్రొత్తలోనే తనకు పుట్టబోయే పెద్ద కుమారుని దేవునికి సమర్పించుకుంది. అయితే సేవలోకి వచ్చిన తర్వాత తన పన్నెండుమంది సంతానమును ఆరుగురు ఆడపిల్లలు, ఆరుగురు మగపిల్లలను హృదయపూర్వకంగా ప్రభువుసేవకి ప్రతిష్ఠించినందువలన ఆమె సంతానము 12 మంది, వారి సంతానము 44 మంది (మనుమలు, మనుమరాళ్ళు) అందరూ సేవ చేస్తున్నారు. వారి సంతానము 56 మంది (ముని మునుమలు, మనుమరాండ్రు). వారిలో ఒక మునిమనుమడు సేవలో ఉన్నాడు.

ఆమె తన విద్యాభ్యాసము ముగించిన తర్వాత యింటికి వచ్చేముందు ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో విద్యార్థులు ఒక్కొక్కరు వారి యొక్క భవిష్యత్ ప్రణాళికను వారితో పంచుకోవాల్సిన సమయంలో హన్నమ్మగారు తన అభిప్రాయమును తెలియజేస్తూ తాను ఒక దైవజనునికి భార్యగా ఉండాలన్న తన అభిప్రాయాన్ని తెలియజేసింది. దేవుడు ఆమెకిచ్చిన వాగ్దానం "నీ మీదనున్న నా ఆత్మయు నేను నీ నోటనుంచిన మాటలును నీ నోటనుండియు, నీ పిల్లల నోటనుండియు, నీ పిల్లల పిల్లల నోటనుండియు ఈ కాలము మొదలుకొని యెల్లప్పుడును తొలగిపోవు" యెషయా 59:21, ప్రకారం ఇప్పటికి ఆమె యొక్క సంతానము నూరుమందికి పైగానే దేవుని సేవలో వున్నారు. ఈ విధంగా దేవుడు తన సేవకురాలైన హన్నమ్మగారిని **"ధన్యురాలి"**ని చేశాడు.

# లోకంతీరు

**(పుట్టుక చావు మధ్య సంబరం)**

## మరణము (చావు)

**బ్రదికి యుండువారు తాము చత్తురని ఎరుగుదురు. అయితే చచ్చిన వారు ఏమియు ఎరుగరు; వారి పేరు మరువబడి యున్నది, వారికిక ఏ లాభమును కలుగదు. వారిక ప్రేమింపరు, పగపెట్టుకొనరు, అసూయ పడరు, సూర్యుని క్రింద జరుగు వాటిలో దేనియందును వారికిక నెప్పటికిని వంతు లేదు" ప్రసంగి 9:5,6.**

ఈ భూమి మీద పుట్టిన మనిషి ప్రతి చనిపోవడం అనివార్యం. ఈ భూమి మీద మనిషి జీవితానికి ముగింపే చావు. దేవుడు నరుని చేసినప్పుడు అతనికి మరణము నిర్ణయించబడలేదు. తన స్వరూపము చొప్పున, తన పోలికె చొప్పున తన స్వహస్తాలతో నిర్మించుకున్న మనిషి చనిపోవాలని కోరుకుంటే దేవుని ప్రేమకు అర్థం లేదు. దేవుడు మనిషిని ప్రేమించి తనకు యిచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేయడం వలన సంక్రమించినదే చావు. నరుడు దేవుని ప్రేమను అర్థం చేసుకోలేకపోవడం వలన, దేవుని హెచ్చరికను నిర్లక్ష్యం చేయడం వలన, దేవుని ఆజ్ఞను పాటించకపోవడం వలన చావు మనిషి జీవితంలోకి ప్రవేశించింది.

> **చావు**
>
> **ఏలయనగా నేల నుండి నీవు తీయబడితివి; నీవు మన్నే గనుక తిరిగి మన్నైపోదువని చెప్పెను (ఆది.3:18)**

దేవుడు మనిషిని ఎంత ప్రేమించాడో మనిషిని తన స్వహస్తాలతో నిర్మించడం ద్వారా చూపించాడు. సృష్టి యావత్తును తన నోటి మాట ద్వారా సృష్టించిన దేవుడు మనిషిని మాత్రం తానే స్వయంగా నిర్మించి, తన నాసికా రంధ్రాలలో జీవ వాయువును ఊదగా నరుడు జీవాత్మ అయ్యాడు. తన స్వరూపము, తన పోలికెగా నిర్మించిన మనిషి కోసమే ఈ సృష్టి యావత్తును చేశాడంటే దేవుడు మనిషికి ఎంత విలువ ఇచ్చాడో అర్థమవుతుంది. మనిషిని చేసిన తర్వాత, మనిషి యొక్క అవసరతలు ఏంటో తెలుసు కొని, సృష్టిని చెయ్యలేదు. మనిషికి ఏమేమి అవసరమో, వాటన్నిటిని ముందుగానే సృష్టించి, తాను చేసినవి మంచిది అనిపించిన తర్వాతనే మనిషిని సృజించాడు దేవుడు. మనిషిని సృష్టించిన తర్వాత ఇంక ఎలాంటి వాటిని మనిషి కోసం సృష్టించలేదు. మనిషి ఈ భూమ్మీద బ్రతకటానికి తాను సృష్టించినవి తప్ప ఇంకేమి అవసరం లేదని దేవుడు భావించాడు. తను ఎంతో ప్రేమంచి, తన కోసం ఏర్పరచుకున్న మనిషి కోసం సృష్టించే ప్రతిదీ మనిషి ఎంతో ఇష్ట పడాలన్న తాపత్రయంతో ప్రకృతి అందాలతో ఈ సృష్టిని చేశాడు దేవుడు. మనం ఎంతో ఇష్టపడే వాళ్ళు మొదటిసారి మన ఇంటికి వస్తారని తెలిసినప్పుడు, ఇంటిని బాగా శుభ్రం చేసి, అలంకరించి, వారికి ఇష్టమైన భోజన పదార్థములను తయారు చేసి, వారిని మెప్పించాలని ఉబలాటపడటం వారి మీద మనకున్న ప్రేమని తెలియచేస్తుంది. అలాగే దేవుడు కూడా మనుష్యుల కోసం సృష్టిస్తున్న ఈ లోకాన్ని ఎంతో అందంగా, ఉపయోగకరంగా సృష్టించి మనుష్యులను తాను ఎంతగా ప్రేమిస్తున్నాడో తెలియజేశాడు.

అయితే తాను ఇంతగా ప్రేమిస్తున్న మనుష్యులు తన పట్ల ఎలాంటి భావము కలిగియున్నారో తెలుసుకోవాలని అనుకున్నాడు. తినడానికి ఎటు చూసినా పండ్లతో నిండిన పచ్చని చెట్లు, అందమైన ప్రకృతి, అంతకంటే అందమైన భార్య, జంతువులు, పక్షులు, తోటలో ప్రవహించే నదులు, ఇంతటి మంచి జీవితం ఇచ్చిన దేవుని పట్ల మనిషి కృతజ్ఞతా

భావముతో ఉన్నాడో లేదో దేవునికు తెలుసువాలనిపించింది. అందుకే మంచిచెడ్డల తెలివినిచ్చే చెట్టుని వేశాడు. దానితో పాటు జీవవృక్షఫలము చెట్టు కూడా వేశాడు. అయితే మంచిచెడ్డల తెలివినిచ్చే చెట్టు ఫలము మాత్రము తినవద్దని చెప్పాడు. దానిని తిను దినమున నిశ్చయముగా చనిపోతారు అని హెచ్చరించాడు. తినడానికి ఎన్నో పండ్లనిచ్చాడు, ఏ చెట్టు ఫలమునైనా నిరభ్యంతరంగా తినమని చెప్పాడు, జీవవృక్షఫలము కూడా తినవచ్చును. కేవలం ఒకే ఒక్క చెట్టు ఫలము మాత్రం తినవద్దని చెప్పాడు. తినడం అనేది ఆకలికి సంబంధించింది. ఆకలి అయినప్పుడు దేవుడు వారికిచ్చిన ఫలాలతో కడుపు నింపుకోవచ్చు. దేవుడు తినవద్దని చెప్పిన ఫలము తినాల్సిన అవసరత ఏమీ లేదు.

అయినప్పటికీ, దేవుని హెచ్చరికను కాదని తమకు అవసరం లేనిదానిని కోరుకొని చావు కొని తెచ్చుకున్నారు. దేవుని మాట వినకుండా సాతాను మాట విని దేవుని ఆజ్ఞను మీరటం వలన మనిషి జీవితంలోకి చావు ప్రవేశించింది. ఆజ్ఞ అతిక్రమము పాపము కాబట్టి, వీరు దేవుని ఆజ్ఞను మీరి పాపము చేసినందువలన వారి జీవితాలకు రోజులు మొదలయ్యాయి. తాను నిర్మించుకున్న మనిషి తనకు లోబడి, తన మాట విని నిరంతరం జీవించాలని కోరుకున్న దేవుని ఆశలని నీరుగార్చి దేవునికి మనోవేదన కలిగించిన మనిషి, కష్టాలతో పాటు తన జీవితానికి అంతమైన చావుని తన జీవితములోనికి తనకు తానుగా ఆహ్వానించుకున్నాడు. **(సశేషం)**

## పాఠకుల పేజి

'పరిశుద్ధత' పత్రికలో **'పాఠకుల పేజీ'** అనే శీర్షిక ప్రారంభించుచున్నాము. ఈ పేజీ పూర్తిగా పాఠకులకు కేటాయించబడినది. ఈ పేజీలో మీ కుటుంబ సభ్యుల యొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు వేడుకలకు సంబంధించి వారికి పత్రికా ముఖంగా శుభాకాంక్షలు తెలియజేయవచ్చును. మీ కుటుంబంలోని యువతీ యువకుల వివాహ సంబంధ సమాచారం అలాగే సువార్త సభల సమాచారం, పదవీ విరమణ సమాచారం, జ్ఞాపకార్ధ కూడికల సమాచారం కూడా పంపవచ్చు. పత్రిక గురించి మీరు వ్రాసే ఉత్తరాలు కూడా ఈ శీర్షికలో ప్రచురించబడతాయి. అయితే ఈ అవకాశం ఉపయోగించదలుచుకునే వారు చందాదారులై ఉండాలి. పత్రికకు కట్టిన చందా మొత్తాన్నిబట్టి వారికి స్థలం కేటాయించబడుతుంది. సంవత్సర చందాదారులకి పేజీలో 1/4, రూ. 500 కట్టిన వారికి 1/2 పేజీ, రూ. 1000 కట్టిన వారికి ఫుల్ పేజీ కేటాయించబడును. రూ. 2000 కట్టిన వారికి టైటిల్ (కలర్) లోపలి పేజీలో 1/2 పేజి. రూ. 5000 కట్టిన వారికి టైటిల్ లోపలి ఫుల్ పేజీ కేటాయించబడును. అయితే ఈ అవకాశం సంవ త్సరంలో ఒక్కసారి మాత్రమే ఉచితంగా ఇవ్వబడు తుంది. ప్రతినెలా 5వ తేదీ తర్వాత తేదీలలోని సంధర్భా లను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే మీ ఫోటోని **Whatsapp** ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్ట్‌లో పంపకూడదు.

## 2017 చందా వివరాలు

**సంవత్సర చందా రూ. 200/- లు పోషక చందా చందా రూ. 1500/- లు**


**జీవిత చందా రూ. 5000/- లు**

**ప్రేరేపణ చందా రూ. 200 లు పైన ఎంతైనా పంపవచ్చును**

పేపరు, ప్రింటింగ్ చార్జీలు, పోస్టల్ సర్వీస్ చార్జీలు పెరిగినందు వలన పత్రిక చందాను కూడా పెంచడమైనది. పాఠకులు సహృదయముతో అర్ధము చేసుకొని సహకరించవలసినదిగా ప్రభువు నామమున కోరుచున్నాము. **-ఎడిటర్**

## ఈ నెల ప్రశ్న -సెప్టెంబర్-2017

**రూతు భర్త పేరేమిటి?**
(రూతు)
(రెఫరెన్సు తప్పని సరిగా ఉండాలి)




మీ జవాబు ఈ నెల 20వ తేదీ లోపు మీ పేరు, పత్రిక సీరియల్ నంబరుతో 9440217726 నంబరుకి **SMS** ద్వారా పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో 'లక్కిడిప్' ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ.125/- లు విలువ చేసే **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అనే 1000 పాటలు ఉన్న పుస్తకము బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం **'చందాదారులకు మాత్రమే'**. అనగా చందా చెల్లించిన వారు మాత్రమే ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 20వ తేది లోపు చందా చెల్లించే వారు కూడా పాల్గొనవచ్చును.

**ఆగష్టు నెల ప్రశ్నకు జవాబు పంపించిన వారు**
జవాబు : యెతెరు (న్యాయా. 8:20)

1) యన్. ప్రేమలత, కడప
2) కె.లక్ష్మీప్రియ, ఒంగోలు
3) శ్రీ ఆర్. ఇన్నయ్య, గుంతకల్, అనంతపురం జిల్లా
4) శ్రీమతి వి.శారాభాయి, భీమవరం,
5) శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ, కృష్ణాజిల్లా
7) యం. విక్టోరియారాణి, యర్రగొండపాలెం, ప్రకాశంజిల్లా
8) శ్రీ టి. చిన్నా, గొల్లపాలెం, మల్కీపురం (మం), తూ.గో.జిల్లా
9) శ్రీమతి వై.కె. సత్యసారథి, హైదరాబాద్
10) శ్రీమతి జయమ్మ లాబాను, గుంతకల్లు
12) శ్రీ డి. సుమన్, రుద్రాంగి, కరీంనగర్‌జిల్లా
14) శ్రీ పి.చిన్నారావు,విజయవాడ,కృష్ణాజిల్లా
15) సూజన్ ప్రిన్సి, జడ్చర్ల

లక్కిడిప్ ద్వారా **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అను పాటల పుస్తకమును బహుమతిగా పొందిన వారు :
**శ్రీ కె. లక్ష్మీప్రియ, ఒంగోలు**

**బైబిల్ క్విజ్ - 32 ప్రశ్నలకు జవాబులు వ్రాసిన వారు :**

1) **కె.సుభద్ర,** కస్తూరిభాపేట, విజయవాడ, కృష్ణా జిల్లా
2) **యం.విక్టోరియారాణి,** గోళ్ళవిడిపి, యర్రగొండపాలెం
3) **పి. చిన్నారావు,** విజయవాడ, కృష్ణా జిల్లా
4) **కె. లక్ష్మీప్రియ,** ఒంగోలు, ప్రకాశం జిల్లా
5) **వి. సూజన్** ప్రిన్సి, జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా
6) **ఆర్. ఇన్నయ్య,** గుంతకల్, అనంతపురం జిల్లా
7) **టి. సుమలత,** రంగన్నపల్లి, వెలిగండ్ల (మం), ప్రకాశంజిల్లా
8) **ఆర్. జయమ్మలాబాను,** గుంతకల్, అనంతపురంజిల్లా
9) **కె.లాజరస్,** కొయ్యలగూడెం, ప.గో.జిల్లా
10) **టి. చిన్నా,** గొల్లపాలెం, మల్కీపురం (మం), తూ.గో.జిల్లా
11) **శ్రీమతి వి. శారాభాయి,** భీమవరం, ప.గో.జిల్లా
12) **శ్రీమతి ఎన్. ప్రేమలత,** కడప
13) **జి.రోజమ్మ,** ప్రసాద్‌నగర్, వేటపాలెం, ప్రకాశంజిల్లా
14) **యం.శ్రీకర్‌కుమార్,** జుజ్జూరు, వీరులపాడు(మం), కృష్ణాజిల్లా
15) **కె. యెషయా,** రామగోపాలపురం, ప్రకాశంజిల్లా
16) **జి. సంగీతరాణి,** ప్రసాద్‌నగర్, వేటపాలెం, ప్రకాశంజిల్లా
17) **కె. వీరమ్మ,** గోగులమూడి, గుంటూరు జిల్లా

లక్కిడిప్ ద్వారా **"నా స్నేహితుడు"** అను పుస్తకమును బహుమతిగా పొందిన వారు :
**కె. లాజరస్,** కొయ్యలగూడెం, ప.గో.జిల్లా
**వి. సూజన్** ప్రిన్సి, జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా

## బైబిల్ క్విజ్ - 32 జవాబులు

**1.** కపటమైన నాలుక గలవాడిని (కీర్తనలు.52:4,5) **2.** ఆకాశము (33:2) **3.** యెహోవా నామము (54:6) **4.** యెహోవా మీద (55:22) **5.** కీర్తనలు 56:11 **6.** దేవుని కృప (57:9) **7.** ఫలము (58:11) **8.** యాకోబు (59:13) **9.** మనుష్యుల (60:11) **10.** రాజునకు (61:6) **11.** ధనము (62:10) **12.** అబద్ధములాడు వారి (63:11) **13.** అగాధము (64:6) **14.** నీళ్ళతో (65:9) **15.** సముద్రమును (66:6) **16.** ఆశీర్వదించును (67:6) **17.** మరణము (68:20) **18.** దరిద్రుల (69:33) **19.** యెహోవా (70:5) **20.** దేవుని నీతి (71:19)



# అక్షరయజ్ఞం

## బైబిల్ క్విజ్ - 33

కీర్తనలు 72 నుండి 91 వరకు



శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్

1. సర్వభూమియు దేనితో నిండియుండును?(72 అ)
2. ఎవరు నశించెదరు? (73 అ)
3. దినమెల్ల దేవుని నిందించువారు ఎవరు? (74 అ.)
4. ఎవరి కొమ్ములు హెచ్చింపబడును? (75 అ.)
5. ఎవరికి ఆయన భీకరుడు? (76 అ.)
6. ఆయన కోపించి --- చూపకుండునా? (77 అ.)
7. దేనిచేత ఆయన వారి మేడిచెట్లను పాడుచేసెను? (78 అ.)
8. ఎవరి నిట్టూర్పు నీ సన్నిధికి రానిమ్ము అని కీర్తనాకారుడు అనుచున్నాడు? (79 అ.)
9. దేని వలన జనులు నశించుచున్నారు.? (80 అ.)
10. 'వారి హృదయకాఠిన్యమునకు నేను వారిని అప్పగించితిని' రెఫరెన్సు ఏమిటి? (81 అ)
11. దేవుడు ఎక్కడ నిలిచియున్నాడు? (82 అ.)
12. కారుచిచ్చు వేటిని తగులపెట్టును? (83 అ.)
13. ఎవరికి ఆయన ఏ మేలు చేయక మానడు? (84 అ.)
14. భూమిలో నుండి ఏమి మొలుచును? (85 అ.)
15. 'ప్రభువా, దేవతలలో నీవంటి వాడు లేడు' రెఫరెన్సు ఏమిటి? (86 అ.)
16. యకోబు నివాసములన్నిటి కంటే ఏవి యెహోవాకు ప్రియములైయున్నవి (87 అ.)
17. ఏది తనకు బంధువర్గమాయెనని కీర్తనాకారుడు చెప్పు చున్నాడు? (88 అ.)
18. యెహోవా సింహాసనమునకు ఆధారములు ఏవి? (89 అ.)
19. నరుల ఆయుష్కాలము ఎంత? (90 అ.)
20. కేడెమును డాలునై యున్నది ఏది? (91 అ.)

### -: గమనిక :-

మీ జవాబులను **SMS/Whatsapp** ద్వారా కూడా పంప వచ్చును. **SMS/Whatsapp** ద్వారా పంపేవారు మీ పేరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరుతో **"బైబిల్‌క్విజ్ - 33"** అని టైపు చేసి, ప్రశ్న నంబరు, జవాబు, బైబిల్ రెఫెరెన్సుతో జవాబులన్నీ ఒకే మేసేజ్‌లో 9440217726 నంబరుకు పంపాలి. పోస్టుకార్డు లేదా ఎన్వలప్ కవరు ద్వారా జవాబులు (తెల్లపేపరు మీద, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరు, మీ ఫోన్ నంబరు వ్రాసి) పంపదలచిన వారు ఈ నెల 20వ తేదిలోపు **పరిశుద్ధత-బైబిల్ క్విజ్, పోస్ట్‌బాక్స్ నెం.28, ఒంగోలు-523001** అడ్రసుకు పంపగలరు.

**అన్ని ప్రశ్నలకు సరైన జవాబులు వ్రాసిన వారిలో ఒకరికి**

**"లియో టాల్‌స్టాయ్"**

**అను పుస్తకములు (రెండు భాగములు-వెల రూ. 115 /-)**
**లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసి ఉచితంగా పంపబడును**

## సీరియల్ నంబరు

మరియు మీ

## ఫోన్ (మొబైల్) నంబరు

తప్పని సరిగా వ్రాయాలి. లేనిచో జవాబులు అంగీకరించబడవు.

## చందాదారుల వివరాలు

| | |
|---|---|
| శ్రీమతి పి. అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా | రూ. 1,200 |
| శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ | రూ. 1,000 |
| కుమారి జయదేవి, గుంటూరు | రూ. 1,000 |
| శ్రీమతి ఆర్. జయమ్మలాబాను, గుంతకల్ | రూ. 1,000 |
| శ్రీమతి రత్నకుమారి, కరీంనగర్ | రూ. 500 |
| శ్రీ పరుసు వెంకటరావు, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ పి. యేసుబాబు లోకేష్, ఎర్రంపల్లి, ప.గో.జిల్లా | రూ. 500 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 500 |
| కుమారి లీనా, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ వి. యోహాను, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 500 |
| శ్రీమతి కె.లూథియ, గోగులమూడి, గుంటూరుజిల్లా | రూ. 500 |
| శ్రీ యం. నిర్మల్‌కుమార్, అనంతపురం | రూ. 500 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం (ఆగష్టు-16) | రూ. 300 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం (అక్టోబర్-16) | రూ. 300 |
| పాస్టర్ పి. సత్యానందం, మౌలాలి, హైదరాబాద్ | రూ. 300 |
| పాస్టర్ జి. నల్లయ్య, కందుకూరు, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ కె. సురేష్, ఉప్పరపల్లె, కడప జిల్లా | రూ. 300 |
| శ్రీ టి. నాగరాజు, చీమకుర్తి, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ ఐ. అనిల్‌కుమార్, కాకినాడ, తూ.గో.జిల్లా | రూ. 300 |
| శ్రీ కె. ఉజ్జీవరాజు, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 250 |
| శ్రీ ఆర్. ఇన్నయ్య, గుంతకల్లు | రూ. 200 |
| శ్రీ టి. చిన్నా, మల్కీపురం, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి బి. ప్రేమలత, కడప | రూ. 200 |
| శ్రీమతి కె. వాణికుమారి, చీరాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ డి. సుమన్, రుద్రాంగి, కరీంనగర్‌జిల్లా | రూ. 200 |
| పాస్టర్ పి. కొర్నేలి, మామిళ్ళపల్లి, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి జి. లీలారాణి, ఒంగోలు, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ బి. నాగభూషణం, వెంకటగిరి, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, పెదదోర్నాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| కుమారి కె. లక్ష్మిప్రియ, ఒంగోలు | రూ. 200 |
| శ్రీ కె. దుర్గాప్రసాద్, రాజమండ్రి | రూ. 200 |
| కుమారి యం. విక్టోరియారాణి, యర్రగొండపాలెం | రూ. 200 |
| శ్రీ పి. గిద్యోను, నేరేడ్‌మెట్, హైదరాబాద్ | రూ. 200 |
| శ్రీ కె. సందీప్‌తేజ, సూళ్ళూరుపేట, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ వై. జోసఫ్, భీమవరం, ప.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి.నిర్మలశాంసన్, వెలిగండ్ల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి కె. ప్రేమారూత్, గుంటూరు | రూ. 200 |
| శ్రీ కె. జెకర్యా, నర్సీపట్నం, విశాఖపట్నజిల్లా | రూ. 200 |
| కుమారి షెఫేలా, దొనకొండ, ప్రకాశం జిల్లా | రూ. 200 |
| శ్రీమతి యం. అరుణకుమారి, విశాఖపట్నం | రూ. 200 |
| శ్రీ కె. యెషయా, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి. సుమలత, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి ఎన్. సరోజిని, నెల్లూరు | రూ. 200 |
| శ్రీమతి జి. రోజమ్మ, చీరాల, ప్రకాశం జిల్లా | రూ. 200 |
| శ్రీమతి సి.హెచ్. పుష్పారాణి, కాకినాడ | రూ. 200 |
| శ్రీ కొట్టె కమల్, శ్రీరాంపురం, ఆదిలాబాద్ | రూ. 150 |
| పాస్టర్ జె. జయరాములు, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ ప్రకాశం, నారాయణపురం, వరంగల్‌జిల్లా | రూ. 150 |
| శ్రీ కె.జె. జ్యోతిరాజ్, మార్కాపురం | రూ. 150 |
| శ్రీ పి. ఆనంద్‌సాగర్, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ వి.ఎ.యన్.ప్రసాద్, జద్చర్ల | రూ. 150 |
| పాస్టర్ టి. విజయపాల్, నరసరావుపేట | రూ. 150 |
| శ్రీమతి బి. ఎస్తేర్‌రాణి, గోగులమూడి, గుంటూరు జిల్లా | రూ. 150 |
| పాస్టర్ టి. ఆదాము, శంకరవరప్పాడు, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| శ్రీమతి బి. కళ్యాణి, బెంగుళూరు | రూ. 150 |
| పాస్టర్ ఎ మత్తయ్య, వినుకొండ, గుంటూరు జిల్లా | రూ. 150 |
| శ్రీ పి. చిన్నారావు, విజయవాడ, కృష్ణాజిల్లా | రూ. 150 |
| శ్రీమతి పి. విజయలక్ష్మి, ఎర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా | రూ. 150 |
| పాస్టర్ బి. నెహెమ్యా, చిన్నగంజాం, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| శ్రీ టి. సునీల్‌కుమార్, కోవెరపాలెం, నెల్లూరుజిల్లా | రూ. 150 |
| శ్రీమతి వై. కెజియాసత్యసారధి, హైదరాబాద్ | రూ. 150 |
| వి. మేరినిర్మల, మెట్రోపాలిటన్ మిషన్, విజయవాడ | రూ. 150 |
| పాస్టర్ బి. జకర్యా, రావిపాడు, ప్రకాశం జిల్లా | రూ. 100 |

**ఆగష్టు నెలలో చందాకట్టిన వారు**

| | |
|---|---|
| శ్రీమతి సి.హెచ్. పుష్పారాణి, కాకినాడ | రూ. 200 |
| శ్రీ యం. నిర్మల్‌కుమార్, అనంతపురం | రూ. 500 |

**మనియార్డరు ద్వారా, నెట్ బ్యాంకింగ్ ద్వారా డబ్బు ట్రాన్స్‌ఫర్ చేసిన వారు తప్పని సరిగా మాకు ఫోన్ చేసి తెలియజేయాలి. లేనిచో వారి పేరు చందాదారుల లిస్టులో ఉండదు. చందాకట్టిన వారిలో ఎవరి పేరైనా లేనిచో దయచేసి 9440217726 నంబరుకి ఫోన్ చేయమని కోరుచున్నాము**